# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 26, మే 2025 | 16 పేజీలు


# ఇంక్రిమెంట్లకై ఎదురుచూపులు

- ఆందోళనలో రెగ్యులరైజ్డ్ జూనియర్ లెక్చరర్లు
- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అధికారుల పనితీరే వేరు
- ఒక జిల్లాలో ఒక రకం మన జిల్లాలో మరో రకం
- ఇంక్రిమెంట్లు ఆలస్యమైతే సర్వీస్ పరంగా ఇబ్బందులని అధ్యాపకులు ఆవేదన
- ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ విధులు

2 లో..




జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఉద్యోగులు ప్రతి ఏటా వేతనంలో ఇంక్రిమెంట్ పొందడం అన్ని విభాగాల్లోనూ విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల హక్కు. కానీ ఇంటర్ విద్యా వ్యవస్థలో అధికారులు అనుసరిస్తున్న వైఖరి కారణంగా రెగ్యులరైజ్డ్ జూనియర్ లెక్చరర్లు తీవ్ర ఆందోళన చెందుతూ ఇంటర్ సెప్టెంబర్ పరీక్షలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ పరీక్షల వీధులకు హాజరయ్యారు.

# రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించడమే లక్ష్యం




## విద్యా, ఆరోగ్య రంగాలకు పెద్దపీట

## ప్రభుత్వపరంగా వైద్యులకు అండగా ఉంటాం

## "తానాకాన్" 11వ రాష్ట్ర సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

2లో...






# పేదల కల సాకారానికి ఇందిరమ్మ ఇండ్ల భరోసా



2లో...

## పెట్టుబడి లేని నిరుపేదలకు ఎస్‌హెచ్‌జీల నుంచి రుణం .. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## ముస్తాబాద్ మండలంలో 491 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేసిన కలెక్టర్

ముస్తాబాద్, ప్రభాతవార్త : పేదవారి సొంత ఇంటి కల సాకారానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం భరోసా నిలుస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఆదివారం రెండో విడత క్రింద 491 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు ముస్తాబాద్ లో కలెక్టర్, కే కే మహేందర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు.










# ఇంక్రిమెంట్లకై ఎదురుచూపులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఉద్యోగులు ప్రతి ఏటా వేతనంలో ఇంక్రిమెంట్ పొందడం అన్ని విభాగాల్లోనూ విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల హక్కు. కానీ ఇంటర్ విద్యా వ్యవస్థలో అధికారులు అనుసరిస్తున్న వైఖరి కారణంగా రెగ్యులరైజ్డ్ జూనియర్ లెక్చరర్లు తీవ్ర ఆందోళన చెందుతూ ఇంటర్ సెప్టెంబర్ పరీక్షలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ పరీక్షల విధులకు హాజరయ్యారు. గత 2023 సంవత్సరం మే 3వ తేదీన జీవో 16 ద్వారా పలు శాఖలకు చెందిన కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులర్ చేసింది. 2024 మే నెలలో ఈ ఉద్యోగులు మొదటి ఏడాది ఇంక్రిమెంట్ పొందారు. 2025 మే నెలలో రెండవ సంవత్సరానికి సంబంధించిన ఇంక్రిమెంట్ ను పొందవలసి ఉంది. ఎలాంటి ఆదేశాలు లేకుండానే..ఇంటం బోర్డు ఉన్నతాధికారులనుండి ఎలాంటి వ్రాతపూర్వక మైన ఆదేశాలు లేనప్పటికీ కొన్ని జిల్లాల ఇంటర్ విద్యాధికారులు, డిడిఓలైన సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్ లు జూనియర్ లెక్చరర్ లకు రెండవ ఇంక్రిమెంట్ లేకుండానే యస్టిఒ లకు బిల్లులు పంపించారు. జగిత్యాల జిల్లాలోని ఇద్దరు ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు ఇంక్రిమెంట్తో కూడిన బిల్లులను ఎస్టిఓ లకు పంపగా ఇంటర్ అధ్యాపక సంఘ నాయకులు ఫోన్ చేయడంతో అక్కడి అధికారులు నిలిపి వేసినట్లు తెలిసింది. ఉన్నతాధికారుల లిఖితపూర్వకమైన ఆదేశాల మేరకు మాత్రమే సంబంధిత ఉద్యోగులకు నిలిపి వేయవలసిన ఇంక్రిమెంట్ ను... ఎలాంటి కారణం లేకుండా, అధ్యాపకులు అందరికీ ఏక మొత్తంగా నిలిపివేయడంతో అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు కానరాని ఏకరూపత .... తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనల ప్రకారం వ్యవహరించాల్సి ఉంటుంది. అయితే కొన్ని జిల్లాలలో ఇంక్రిమెంట్లు చేయడం, మరికొన్ని జిల్లాల్లో చేయకపోవడంతో అధ్యాపకులలో గందరగోళం నెలకొన్నది. వరంగల్, నిజామాబాద్, హనుమకొండ, ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రికొత్తగూడెం తదితర జిల్లాలలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లకు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్ లు రెండవ ఇంక్రిమెంట్ అందించేందుకు బిల్లులను రూపొందించి డిటీఓల్లో సబ్మిట్ చేసినట్లు తెలిసింది. కానీ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మాత్రం రెండవ ఇంక్రిమెంట్ బిల్లులు లేకుండానే, వేతనాల బిల్లులను రూపొందించారు.... జూనియర్ లెక్చరర్ మల్టీజోనల్ పోస్టులు కాబట్టి తమకు సర్వీసుపరంగా ఇబ్బందులు ఎదురవుతాయని ఇంక్రిమెంట్ చేయని జిల్లాలలోని జెఎల్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవో ఒకటే...విధానాలు రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మినిమం టైం స్కేల్( ఎంటిఎస్ )పై విధులు నిర్వహిస్తున్న పలువురు జూనియర్ లెక్చరర్లు కాంట్రాక్టు లెక్చరర్ల కంటే ఒకటి, రెండు నెలల ముందుగా విడతల వారీగా 16 జీవో ద్వారానే రెగ్యులర్ అయ్యారు. వీరు రెండవ సంవత్సర ఇంక్రిమెంట్ పొందే విషయంలో అధికారులు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు. కానీ రెండేళ్లక్రితం రెగ్యులర్ అయిన జూనియర్ లెక్చరర్లకు రెండవ సంవత్సర ఇంక్రిమెంట్ బిల్లులను రూపొందించే విషయంలో పలువురు డిడివో లు, ఇంటర్ విద్యాధికారులు పరస్పర విరుద్ధ వైఖరులు అవలంబిస్తున్నారు. పోలీస్ ఎంక్వయిరీ పూర్తిచేసి, ప్రొబేషనరీ డిక్లరేషన్ ఇవ్వాలని జూనియర్ లెక్చరర్లు పలుమార్లు ఇంటర్ విద్య ఉన్నతాధికారులకు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ స్పందించకుండా..ప్రొబేషనరీ డిక్లరేషన్ కాలేదన్న కారణాన్ని చూపి ఇంక్రిమెంట్లను ఆపుతున్నారని లెక్చరర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్ విద్య వ్యవస్థలోనే కారుణ్య నియామకాల ద్వారా, ప్రమోషన్ల ద్వారా, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గతంలో నియమించబడ్డ జూనియర్ లెక్చరర్ల విషయంలో రెండు సంవత్సరాల కాలం పూర్తి కాగానే ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండానే ఇంక్రిమెంట్ లు అందించిన అధికారులు..తమ విషయంలో కొత్త కొర్రీలు ఎందుకు పెడుతున్నారని లెక్చరర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఅధికారుల ద్వంద్వ వైఖరితో అధ్యాపకులకు ఇబ్బందులురెండు ్నసవత్సరాల ఉద్యోగకాలం తరువాత ప్రొబేషనరీ పీరియడ్ డిక్లరేషన్ వివిధ కారణాలవల్ల ఆలస్యం కావడం




ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో జరిగేదే. ఐనప్పటికీ సహజన్యాయ మరియు సేవాసూత్రాలకు అనుగుణంగా ఇంక్రిమెంట్ చేయడం సాధారణ విషయమే. రెండు సంవత్సరాల్లోనే ప్రొబేషన్ డిక్లరేషన్ ఏ శాఖలోనూ జరగలేదు.. దానిని కారణంగా చూపుతూ ఉద్యోగుల ఇంక్రిమెంట్ ఎప్పుడూ ఆగనూలేదు. స్వయంగా ఇంటర్ విద్య వ్యవస్థ లోనూ ఇప్పటికీ ప్రొబేషన్ డిక్లరేషన్ కాని చాలామంది ఉద్యోగులు ఇంక్రిమెంట్ లు పొందుతున్నారని అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు అనుంగులైన ఉద్యోగులకు ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయం అమలు చేయడం అధికారుల ద్వంద్వ వైఖరికి, ఇంటర్ బోర్డులో పారదర్శకతలేమి కి నిదర్శనమేనని పలువురు అధ్యాపకులు పేర్కొంటున్నారు పరీక్ష విధుల కేటాయింపులో... ఇంటర్మీడ యిట్ వార్షిక పరీక్షల్లో గతంలో సీనియారిటీ ఆధారంగా విధులను కేటాయించేవారు. అధ్యాపకులు రెగ్యులరైజ్ అయ్యాక డేట్ అఫ్ బర్త్ ప్రకారం విధుల కేటాయింపు చేస్తున్నారు. విధుల కేటాయింపు సమయంలో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన ఉన్నతాధికారులే ఇంక్రిమెంట్లు రూపొందించే విషయంలో మాత్రం కొర్రీలు పెడుతుండడం ఎంతవరకు సమంజసం. నల్ల బ్యాడ్జిలతో అధ్యాపకులు నిరసన తమకు న్యాయబద్ధం గా రావలసిన రెండవ ఇంక్రిమెంట్ను ఎలాంటి కారణం లేకుండానే, కక్షపూరితంగా అధికారులు నిలిపివేయడాన్ని నిరసిస్తూ...ఆదివారం నిర్వహించిన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు జూనియర్ అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి హాజరయ్యారు. ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, తమ విన్నపాలను పెడచెవిన పెడుతున్న అధికారులను న్యాయపరంగా ఎదుర్కొంటామని అధ్యాపకులు పేర్కొంటున్నారు.రెగ్యులరైజ్డ్ జూనియర్ లెక్చరర్ల ఇంక్రిమెంట్లు వెంటనే అందజేయాలి.. స్నేహపూర్వక వాతావరణాన్ని దెబ్బ తీయొద్దు కొట్టాల తిరుపతిరెడ్డి,జిల్లాఅధ్యక్షుడు, తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్475 ఇంక్రిమెంటు పొందడం ఉద్యోగుల హక్కు. ఏడాది పాటు ఉద్యోగి అందించిన సేవలకు ప్రతిఫలంగా సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ప్రభుత్వం అందించే ఇంక్రిమెంట్ ను ఆపే అధికారం ఎవరికీ లేదు. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదు అన్న చందంగా అధికారుల తీరు ఉన్నది. తమ ఆధిపత్యాన్ని నిరూపించుకోవడం కోసం, కళాశాలలోని సామరస్య వాతావరణాన్ని దెబ్బతీసేందుకు కొద్ది మంది అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్డ్ జూనియర్ లెక్చరర్ లకు ఇంక్రిమెంట్ ను అందించాలి...అధ్యాపకులు అధైర్య పడవద్దు.ఇంక్రిమెంట్ ఆలస్యం అయితే సర్వీస్ బుక్ లో, ఆర్థికంగా ఎలాంటి నష్టం ఉండదు. బి నారాయణ ఇంటర్మీడియట్ నోడల్ అధికారి జగిత్యాల జిల్లా.. ఇంటర్మీడియట్ అధ్యాపకులు అధైర్యపడవద్దనిఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఎగ్జామ్స్ అయిపోయినంక , రెండవ ఇంక్రిమెంట్ విషయం పరిష్కరిస్తామని ఉన్నతా ధికారులు తెలపడం జరిగిందన్నారు. రెండో ఇంక్రిమెంట్ విషయంలో ఒకటి లేదా రెండు నెలలు ఆలస్యమైతే సర్వీసు బుక్ లో గాని ఆర్థికంగా గాని ఎలాంటి నష్టం ఉండదని అధ్యాపకులు సంయమానం పాటించాలని అధైర్య పడవద్దు అని పేర్కొన్నారు. అలాగే కళాశాలలలో అడ్మిషన్ల సంఖ్య పెంచడానికి ప్రయత్నించి ఇంటర్ విద్యను బలోపేతం చేయాలని పేర్కొన్నారు.



## రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించడమే లక్ష్యం

### విద్యా,ఆరోగ్య రంగాలకు పెద్దపీట

### ప్రభుత్వపరంగా వైద్యులకు అండగా ఉంటాం

### "తానాకాన్" 11వ రాష్ట్ర సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణను సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని,అందులో భాగంగానే విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ హాస్పిటల్స్,నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ప్రతిమ మల్టీప్లెక్స్ లో నిర్వహించిన 11వ వార్షిక సదస్సు ముగింపు కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం సేవా దృక్పథంతో కూడినదని, వైద్యులు సమాజ శ్రేయస్సు కోరుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో వైద్య రంగ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామన్నారు. వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. సదస్సులో వైద్యులు ఇచ్చిన సూచనలు సలహాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి సమస్యలపై సుదీర్ఘంగా చర్చించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసేలా చూస్తానని అన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, అనుమతులు, లైసెన్స్ తదితర పరిపాలన సంబంధిత సమస్యలపై వైద్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరిస్తుందని తెలిపారు. వైద్యులు సమాజంలో ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారో ప్రభుత్వానికి బాగా తెలుసని, వైద్యులకు అండగా నిలబడడం తమ బాధ్యత అని అన్నారు. తానాకాన్ పదకొండవ రాష్ట్ర సదస్సు ద్వారా వైద్యులు తమ సమస్యలను సమగ్రంగా చర్చించుకోవడం హర్షణీయమని, ఇలాంటి వేదికల ద్వారా ప్రభుత్వానికి చక్కటి సూచనలు అందించే అవకాశం కల్పిస్తాయన్నారు. వైద్యులు సూచించిన సమస్యలను జిల్లా స్థాయిలో పరిష్కరించేందుకు కలెక్టర్లతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దిశగా విద్యా, ఆరోగ్యరంగాలకు ప్రాధాన్యత ఇస్తూ భారీ స్థాయిలో మార్పులు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి మార్గంలో తీసుకెళ్లే విద్య, వైద్యరంగాల పై ప్రత్యేక దృష్టి సారించమన్నారు. విద్యారంగ అభివృద్ధికి సంబంధించి అన్ని వర్గాలకు విద్యాసదుపాయాలు అందేలా పలు నూతన విధానాలను అమలు చేస్తున్నామని ,ఇప్పటికే వాటి అమలులో స్పష్టమైన పురోగతి కనిపిస్తోందని అన్నారు. వైద్యరంగంలో కూడా ప్రజల ఆరోగ్యాలు కాపాడేలా అవసరమైన మార్పులను చేపట్టామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు పెంచి నిపుణుల సేవలను అందుబాటులోకి తీసుకవస్తామన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, డాక్టర్ హరిష్‌బాబు , డాక్టర్.సంజయ్ కుమార్, డాక్టర్.సంజయ్(కోరుట్ల ఎమ్మెల్యే) మాట్లాడుతూ సామాన్యలకు అతి తక్కువ ధరలో వైద్యం అందిస్తున్న చిన్న, మధ్యతరగతి ఆస్పత్రులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాయని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారి సమస్యలును పరిష్కరించాలని కోరారు. వాటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సదస్సులో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్డీవో మహేశ్వర్, తానాకాన్ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్‌కతారి, ఆర్గనైజింగ్ ౖచెర్మన్ ఎలగందుల శ్రీనివాస్, కార్యదర్శి చాట్ల శ్రీధర్, ఆర్గనైజింగ్ ట్రెజరర్,డాక్టర్ రాజకుమార్,ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్, పాల్గొన్నారు.

# పేదల కల సాకారానికి ఇందిరమ్మ ఇండ్ల భరోసా

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** పేదవారి సొంత ఇంటి కల సాకారానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం భరోసా నిలుస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఆదివారం రెండో విడత క్రింద 491 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు ముస్తాబాద్ లో కలెక్టర్, కే కే మహేందర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు.!! ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు.ముస్తాబాద్ మండలంలో 491 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగు!!ల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారంప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే ఫోన్ చేయాలని!!సూచించారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో!! ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ తహసిల్దార్!!దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు.30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే

### పెట్టుబడి లేని నిరుపేదలకు ఎస్ హెచ్‌జీల నుంచి రుణం మంజూరు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### ముస్తాబాద్ మండలంలో 491 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేసిన కలెక్టర్

అవకాశం ఉంటుందని తెలిపారు.!! నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తలారి రాణి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, పిడి హౌసింగ్ శంకర్,!!డి ఆర్ డి ఓ శేషాద్రి,ఎంపీడీఓ బీరయ్య, తహసీల్దార్ సురేష్, సంబంధి!!త అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులను పోషించని కొడుకులకు కౌన్సిలింగ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :




కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు, వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదం డ్రులను పోషిస్తూ, బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని జగిత్యాల పట్టణం, మేడిపల్లి,కథలపూర్,గొల్లపల్లి,వెల్గటూర్ ,మల్యాల మండలాలకు చెందిన ఆ కొడుకులను ,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ కౌన్సెలింగ్ లో జగిత్యాల పట్టణము కు చెంది వరంగల్ లో పనిచేస్తున్న కారుణ్య నియామక ఉద్యోగి గోనేల ప్రకాష్ , నిజామాబాద్ లో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న చెందిన కుంటమల్ల సురేష్ లకు, కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో వృత్తి పనులు చేసుకుంటూ జీవిస్తున్న కంటే ప్రభాకర్, మేడి పల్లి మండల కేంద్రానికి చెంది జగిత్యాలలో నివసిస్తున్న లక్కమల్ల వెంకటేష్,వెల్కటూర్ మండల కేంద్రానికి చెందిన అరిగళ్ల మురళిలు ఉన్నారు.కన్న కొడు కులు తల్లిదండ్రులను పోషించక నిరాద రణకు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో, బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని,కారుణ్య నియామక ఉద్యోగులు తమ తల్లిని,కుటుంబ సభ్యులను నిరాదరిస్తే వారు చేసే ఉద్యోగం నుంచి నియామక ఉన్నతాధికారి వారిని ఉద్యోగం నుంచి సస్పెన్షన్,ఆ తర్వాత ఉద్యోగం నుండి తొలగించే అధికారం ఉందని కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు ,కోడళ్ళు సమ్మతించి ఒప్పంద పత్రాలు రాసిచ్చారు.ఈ కౌన్సిలింగ్ అనంతరం ఆ కొడుకులు,కోడళ్లకు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ తరవున బోజన సౌకర్యం కల్పించారు. జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తో పాటు ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,వెల్ముల ప్రకాష్ రావు,బైరి రాధ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల కళాశాలలు ఉపాధ్యాయుల ఉద్యోగుల దరఖాస్తులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల లో ఖాళీ గా ఉపాధ్యాయ పోస్టులకు పార్ట్ టైమ్ ప్రాతిపదికన పనిచేసేందుకు అర్హత, ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి పి. వెంకటేశ్వర్ రావు తెలియచేశారు.అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేట్ తో పాటు బి.ఎడ్ చేసి ఉండాలి.కనీసం ద్వితీయ శ్రేణి మార్కులు పొంది ఉండాలి.అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు అన్ని ధృవీకరణ పత్రాలతో దరఖాస్తులను ఈ నెల 26 నుండి 28 వరకు మేడిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో సమర్పించ వచ్చును. బాలికల పాఠశాల/ కళాశాలల లో మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులు. దరఖాస్తు చేసిన అభ్యర్థులను మెరిట్ మరియు డెమో ప్రాతిపదికన ఎంపిక చేయడం జరుగుతుంది అని తెలిపారు.

## రెండు కార్లు ఢీ.. ఇద్దరికి గాయాలు

చందుర్తి మే24 ప్రభాతవార్త:




చందుర్తి మండల కేంద్రంలో రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాల య్యాయి. గ్రామ స్తుల పోలీసుల కథ నం ప్రకారం కథలా పూర్ మండల కేం ద్రానికి చెందిన రాజేష్ అనే వ్యక్తి వేములవాడ వైపు వెళ్తుండగా, నిజాంబాద్ జిల్లాకు చెందిన రాహుల్ అనే వ్యక్తి వేములవాడ రాజన్న దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో చందుర్తిలో కోరుట్ల నుండి వేములవాడ వైపు వస్తున్న కారును ఎదురుగా వెళ్తున్న మరో కారు ఢీ కొట్టింది. ఈ సంఘటనలో గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో చందుర్తి ఎస్సై అంజయ్య వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై విచారణ చేపట్టమని ఎస్సై పేర్కొన్నారు.

## నేడు ఎస్సీ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

### -ఇతరత్రా కారణాలవల్ల హాజరు కాని పలు కార్పోరేషన్ల దరఖాస్తుదారులు కూడా హాజరు కావచ్చు

**ఇంచార్జ్ ఎంపీడీవో యు,నరేష్ కుమార్**

ఎండపల్లి ప్రభాతవార్త:

నిరుద్యోగులకు జీవనోపాధి లక్షంగా ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లో భాగంగా వివిధ కార్పొరేషన్ల దరఖాస్తుదారులకు చేపడుతున్న ఇంటర్వ్యూలు సజావుగా సాగుతున్నాయి అలాగే నేడు కూడా ఇన్చార్జి ఎంపీడీవో యు నరేష్ కుమార్ అలాగే బ్యాంకర్లు, మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ దరఖాస్తుదారులకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని , అలాగే ఇదివరకు నిర్వహించిన, ఇంటర్వ్యూలకు ఇతరత్రా కారణాలవల్ల హాజరుకాని పలు కార్పొరేషన్లకు చెందిన దరఖాస్తుదారులు నేడు హాజరు కావచ్చు అని, ఇన్చార్జి ఎంపీడీవో యు ,నరేష్ కుమార్ కోరారు అలాగే వారి వెంట ఆన్లైన్ దరఖాస్తు ఫారం ఆధార్ కార్డు రేషన్ కార్డ్ కుల ఆదాయ నివాస ధ్రువీకరణ పత్రాలు, బ్యాంకు ఖాతా పాన్ కార్డ్ విద్యార్హతలు ,2 ఫొటోస్ వెంట తెచ్చుకోవాలని వారు కోరారు

## నిరుపేదకు అందని ఇందిరమ్మ ఇల్లు

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన సుంకటి రేణుక ప్రభాకర్ అనే నిరుపేద కుటుంబం గ్రామంలో కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. నివాసం ఉండేందుకు పూరి గుడిసె వేసుకున్నారు. పక్కా ఇల్లు కట్టుకుందామంటే డబ్బులు లేక అదే గుడిసెను మరమ్మత్తులు చేసుకొని ఉంటున్నారు. వర్షాకాలం వస్తే టాప్‌పై టార్పాలిన్ కవర్ కప్పుకొని కాలం వెల్లదీస్తున్నారు. నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని సంతోషం వ్యక్తం చేసిన క్రమంలో అర్హులైన ఆ నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరు కాలేదు. కడు నిరుపేదలైన తమ కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకే ఇండ్లు

**- కుమ్మరి దిలీప్, మరిమడ్ల**

కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని, నిరుపేదలకు అందలేదని వెంటనే ఇకపై ప్రభుత్వం ప్రత్యేక అధికారులను పెట్టి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందజేసేలా చూడాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## యువకుడి ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గుడికాడి సంపత్ (21) యువకుడు ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉద్యోగం రాలేదని మనస్తాపంతో సంపత్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలి పారు. శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై ప్రేమానందం పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం గద్దలపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు ఇండ్ల సది ఎద్దు మేత కోసం వెళ్లగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపడడంతోపాటు సబ్ స్టేషన్ సమీపంలో ఉండడంతో ఎద్దు మేతకుపోగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చేందిందని రైతు సది రోధిస్తూ తెలిపారు. తన ఎద్దు విలువ దాదాపు రూ.60.000 వేలు ఉంటుందని వాపోయాడు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరాడు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం సూరయ్యాపల్లి గ్రామపంచాయతీ శివారులో ఏఎల్ఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా రేకుల షెడ్‌లో టీఎస్ 02 యుడి 1387 వాహనం నుండి 29 క్వింటాళ్ల 20 కిలోల పిడిఎస్ సన్న బియ్యం దింపుతుండగా సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు అక్కడికి వెళ్లగా వారిని చూసి డ్రైవర్ పారిపోయాడు నల్లవెల్లి సది అనే వ్యక్తి దుర్భాషలాడుతూ అడ్డుపడగా అతనిపై బండి ఓనర్ అరె సంజీవ్ డ్రైవర్ రమేష్ పై కేసు నమోదు చేయడం అయిందని మంథని ఎస్ఐ డి రమేష్ తెలిపారు . మంథని మండలంలో ఎవరైనా పిడిస్ అక్రమంగా నిలువచేసిన అమ్మి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల నియామకం

ఎడ్యుకేషన్ కేయూ, మే 25 ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) నూతన ప్రోగ్రాం ఆఫీసర్లను నియమిస్తూ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో కంప్యూటర్ విభాగానికి చెందిన డాక్టర్ శ్రీలత, సంస్కృత విభాగానికి చెందిన డాక్టర్ చందర్, కామర్స్ విభాగానికి చెందిన డాక్టర్.రమేష్ లకు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులలో జాతీయ భావాన్ని, క్రమశిక్షణ,శ్రమ విలువను పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ ఎంతగానో దోహదపడుతుందని ఆమె అన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లుగా నియమింపబడిన వారిని కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ రమేష్ కళాశాల బోధనేతర సిబ్బంది అభినందించారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో మే 27 నుండి చివరి విడత ఉపాధ్యాయ శిక్షణలు

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ మే 25 :
స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పెద్ద పెండ్యాల , ధర్మసాగర్ లో తెలుగు, హిందీ, భౌతిక జీవశాస్త్రల 6 నుండి 10వ తరగతికి బోధించే ప్రభుత్వ, స్థానిక సంస్థల, కేజీబీవీల, తెలంగాణ మోడల్ పాఠశాలల, తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన నిర్దేశించిన ఉపాధ్యాయులు ఈనెల 27వ తేదీ నుండి 31 వరకు తుది విడత శిక్షణకు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి డి. వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ విడతలో హాజరు కాని తెలుగు, హిందీ, భౌతిక, జీవశాస్త్రాలకు చెందిన ఉపాధ్యాయులు కూడా ఈ మూడవ విడత శిక్షణలో హాజరు కావచ్చని ఆమె తెలిపారు. ఉపాధ్యాయు లందరూ కూడా ఉదయం 9:00 నుండి సాయంత్రం 5 గంటలవరకు జరుగు శిక్షణలో మొబైల్ ఫోను, సంబంధిత విషయాల వారి పాఠ్య పుస్తకాలను తీసుకొని రావాలని కోరారు. ఉర్దూ మీడియానికి చెందిన భౌతిక మరియు జీవశాస్త్రాలకు చెందిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యాయులు కూడా ఈ వేదికలోనే శిక్షణకు హాజరుకావాలని హనుమకొండ డి ఈ ఓ తెలిపారు.

## బెస్ట్ ప్రాక్టీసెస్ కు అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు స్క్రూటినీకి హాజరు కావాలి

### డి. ఈ ఓ.వాసంతి

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ మే 25 :
హనుమకొండ జిల్లా నుండి బెస్ట్ ప్రాక్టీసెస్ కు అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు అందరూ ఈనెల 26వ తేదీన (సోమవారము రోజు) మధ్యాహ్నము రెండు గంటలకు స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పెద్ద పెండ్యాల నందు స్క్రూటినీకి హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. వాసంతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎస్సీఇఆర్టీ వెబ్సైట్ ద్వారా ఎస్సిఇఆర్టి ప్రకటన ప్రకారం హనుమకొండ జిల్లాకు చెందిన 39 మంది ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలలో బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు చేస్తున్నట్లు అప్లై చేసుకున్నారని, ఇలా అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయుల నుండి మూడు ఉత్తమ ప్రాక్టీసులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందని, దాని కోసము అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్నము రెండు గంటలకు తమ యొక్క పిపిటి, ఆడియో విజువల్ డెవలప్మెంట్ ఇన్ఫర్మేషన్ తో మరియు ఇతర మెటీరియల్ తో హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి కోరారు.

## బలగం ఫేమ్ అంజన్న (జీవి బాబు) కన్నుమూత

### అనారోగ్యంతో వరంగల్లో మృతి చెందిన జీవీ బాబు

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



బలగం సినిమా నటుడు అంజన్న (జీవి బాబు) అనారోగ్యంతో ఆదివారం వరంగల్లోని ఒక హాస్పిటల్ లో మృతి చెందాడు. కమెడియన్ వేణు యెల్దండి దర్శకత్వం, దిల్ రాజు ప్రొడక్షన్ లో వచ్చిన సినిమాలో బాబు హీరో ప్రియదర్శి తాతగా నటించి ఆకట్టు కున్నారు. గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో డయాలసిస్ పొందుతున్నారు. ఈ మధ్యే బలగం డైరక్టర్ వేణు యెల్దండి, హీరో ప్రియదర్శి గారు జీవి బాబు వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. బలగం చిత్ర బృందం లోని సభ్యులు బాలు కాయితి, ఆకునూరి దేవయ్య, బలగం కొముర‌మ్మ లు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి వారికి ధైర్యం చెప్పి వచ్చారు. డైరక్టర్ వేణు యెల్దండి జీవి బాబు సతీమణితో ఫోన్లో మాట్లాడి ఓదార్చారు. జీవి బాబుకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇంతలోనే జీవి బాబు మరణించడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని డైరక్టర్ వేణు యెల్దండి పేర్కొన్నారు. హీరో ప్రియదర్శి జీవి బాబు మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. జీవి బాబు రంగస్థల నటుడు.. బలగం సినిమా తర్వాత రజకార్ సినిమాలో కూడా నటించారు. మొత్తం ఇప్పటికి జీవి బాబు 20 సినిమాలకు పైగా నటించిన.. బలగం సినిమాతో గుర్తింపు వచ్చింది.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చింతకాని ప్రభాత వార్త:
మే 25 మండల పరిధిలో కోదుమూరు జ్యోతి ఫంక్షన్ హాల్ లో 1995 96 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నామనీ విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులందరినీ ఆహ్వానించి వారికి సన్మాన కార్యక్రమం చేపట్టారు.

## తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ పాత్ర అద్వితీయం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ....

మే 25, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్ :



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో జర్నలిస్టుల పాత్ర అద్వితీయం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల హైదరాబాద్ జలవిహార్ లో టీజేఎఫ్ రజతోత్సవ సంబురాల గోడ పత్రిక ను శనివారం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి హనుమకొండ బాలసముద్రం లోని ప్రజాభవన్ లొ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదం తో టీజేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సాధనకోసం జర్నలిస్టులు అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్( హెచ్ 43) హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు మస్కపురి సుధాకర్, ప్రధాన కార్యదర్శి అర్షం. రాజ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, కక్కెర్ల అనిల్ కుమార్, పోగాకుల అశోక్, గోకారపు శ్యాం, వేణు గోపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు

## టీ జి ఎస్ ఆర్ టి సి వెల్ఫేర్ బోర్డు కమిటీల సమావేశం రద్దు చేయాలి

### ప్రవేటు ఏజన్సీల ద్వారా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కండక్టర్, డ్రైవర్లను నియమించే విధానం మానుకోవాలి

### టీ జి ఎస్ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్

మే 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:
06.05.2025 రోజున సచివాలయంలో రెతిది నాయకులతో జరిగిన చర్చల సందర్భంగా గౌరవ రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలలో యూనియన్ల పునరుద్ధరణ కూడా ఉంది. అయినా కూడా ఆర్టీసీ యాజమాన్యం వెల్ఫేర్ బోర్డ్ మీటింగ్ గురించి సర్క్యులర్ జారీచేయడం పుండు మీద కారం చల్లి నట్లుగా ఉందని, అలాగే ఈ సర్కులర్ వలన ప్రభుత్వం ఇచ్చిన హామీలకు అడ్డు పడే విధంగా ఉందని జాక్ భావిస్తుంది. అలాగే విద్యుత్ బస్సులను కేంద్ర ప్రభుత్వంతో నేరుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పంద్ద చేసుకుంటున్నదని,ప్రవేట్ కార్పొరేట్ సంస్థలతో ఈ బస్సులు తీసుకోస్తే సహించమని ఈ చర్యల వలన ప్రభుత్వం మీద కార్మికులకు నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం మీద నమ్మకంత జాక్ సమ్మె వాయిద వేసుకుని వారు ఇచ్చిన హామీలు కొన్ని పరిష్కారం అవుతాయని వేయి కళ్ళతో కార్మిక వర్గం ఎదురు చూస్తున్న సమయం లో ఎండి ఇటువంటి సర్క్యులర్ ద్వారా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడడం సమంజసం కాదని జాక్ నాయకులు అన్నారు ఆర్టీసీలో ఎన్నడూ లేని విధంగా ప్రవేటు ఏజన్సీల ద్వారా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కండక్టర్, డ్రైవర్లను నియమించడం, ప్రవేట్ బస్సులను తేవడం, గ్యారేజ్ లు మొత్తం ప్రవేటు చేయడం, రిటైర్డ్ అయినా అధికారులను ఖాళీల్లో నింపడం వంటివి ఈ ఆర్టీసీని ప్రవేటు పరం చేయడానికేనని వెంటనే ఔట్ సోర్సింగ్ నియమాకాలు ఆపాలని లేని యెడల మళ్ళీ సమ్మె బాట పడుతామని హెచ్చరించారు.

## సూర్యకాంత్‌ను పరామర్శించిన కుంజ సూర్య

గంగారం మే 25ప్రభాతవార్త:
గంగారం మండలం కోడిశలమిట్ట గ్రామంలో ఇటీవల కాలంలో తూనికి ఆకుల సేకరణకు వెళ్లి అడవిదున్న దాడిలో గాయపడిన సూర్యకాంత్ ను ఆదివారం స్థానిక మంత్రివర్యులు సీతక్క తనయుడు పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈసాల సారయ్యపద్మ దంపతుల పుత్రుడు వంశి యశ్విని పెళ్లికి హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలియజేశారు.

## ప్రశాంతంగా గ్రామ పాలన అధికారి పరీక్ష

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

### 149 మందికి గాను 142 మంది అభ్యర్థుల హాజరు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
గ్రామ పాలన అధికారి రాత పరీక్ష 2025 ఆదివారం ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లాకు సంబంధించి 149 అభ్యర్థులకు గాను 142 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారని తెలిపారు. 7 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యాని,ఇంతకుముందు రెవెన్యూ శాఖలో పనిచేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షను రాశారని కలెక్టర్ పేర్కొన్నారు.

## రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించాలి!!

### పారిశుధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలి!!

### వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా చూడండి !!

### సంబంధిత పారిశుధ్య అధికారులకు ప్రజల విన్నపం

(పరకాల ప్రభాత వార్త)
పరకాల పురపాలక సంఘం పరిధిలో చెత్త కుప్పలుగా పేరుకుపోయి ఉన్నాయి. గత కొద్ది రోజులుగా ఈ చెత్తను తొలగించకపోవడంతో స్థానికంగా దుర్గంధపూరిత వాసనలు వెదజల్లుతున్నాయి. అంతేగాక ఈ చెత్త మూలంగా ఈగలు, దోమలు వృద్ధి చెంది స్థానికులు పలు రోగాల బారినపడే అవకాశం కూడా ఉంది. ఇదే తరహాలో అనేక ప్రాంతాల్లో పారిశుధ్యం లోపించడం మూలంగా స్థానిక ప్రజలు చాలా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తను తరలించడంలో జాప్యం మూలంగా ప్రజలు పలు అంటు రోగాల బారిన పడే అవకాశం ఉంది. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డు ల్లో రోడ్లపక్కనే చెత్త కుప్పలు కుప్పలుగా పేరుకుపోయినప్పటికీ చెత్తనుతొలగించడంలో సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. అసలే వర్షాకాలంలో వర్షాల మూలంగా పరిసర ప్రాంతాలన్నీ అపరిశుభ్రంగా తయారవడంతో పాటు స్థానికంగా ఉండే గుంతల్లో నిలిచి ఉన్న వర్షపు నీటి వల్ల ఈగలు,దోమలు వృద్ధిచెందుతాయి. దీనికితోడు చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో తీవ్రమైన దుర్వాసనలు వెదజల్లడంతో పాటు, వర్షకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముంది. అందుకు ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఎక్కడకూడా చెత్త పేరుకుపోకుండా ఏరోజు కారోజు చెత్తను తొలగించి, ప్రజలకు అంటు రోగాలు ప్రబలకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పలువురు స్థానికులు కోరారు. ముఖ్యంగా ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రత పాటించాలి, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుంచుకోవాలి. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ విషయంపై ఉన్నతాధికారులు కూడా స్పందించి తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైన ఉంది

## ఇన్‌చార్జ్‌ల పాలనలో ఇస్లావత్ తండా

పర్వతగిరి, మే 25, ప్రభాతవార్త
గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలని..పల్లెల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని పాలకులు చెబుతుంటారు.కానీ పల్లెల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండి,కనీసం వాటిని పట్టించుకునే నాథుడే లేకపోతే ఇక గ్రామాభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది.కనీసం వీధి లైట్లు సైతం వెలగని పరిస్థితి.పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ కార్యా నిర్వహణ మొత్తం ఇన్‌చార్జ్‌ల పాలనలో కొనసాగుతోంది.రికార్డుల నిర్వహణ,గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన పనుల వివరాలు,వాటికి సంబంధించిన జమ ఖర్చుల వివరాలు నమోదు అస్తవ్యస్తంగా తయారైంది.పంచాయతీ కార్యాలయంలో కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా లేకుండా ఉంది.అలాగే వీధి లైట్లు సైతం వెలగక తండాలో అంధకారం నెలకొంది.అయితే పంచాయతీ పాలన సక్రమంగా అమలు చేయాలంటే నిధులు లేవని,దీంతో ఎక్కడి పనులు అక్కడే ఉండి పోతున్నాయి.

## ప్రశాంతంగా యూపీఎస్సి సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష

ప్రభాత వార్త సుబేదారి:
హనుమకొండ జిల్లా లోని వివిధ పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన యూపీఎస్సి సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. 4141మంది అభ్యర్థులు పది పరీక్షా కేంద్రాలను కేటాయించగా ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకూ జరిగిన మొదటి సెషన్ పరీక్షకు 2435 మంది అభ్యర్థుల హాజరై పరీక్ష రాశారు. 1706మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2:30 నుండి 4:30 గంటల వరకు జరిగిన రెండో సెషన్ పరీక్షకు 2422 మంది పరీక్ష రాశారు. 1719మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించారు. పరీక్షా కేంద్రాలకు సంబంధించిన

# ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**బీఆర్ఎస్ జిల్లాఅధ్యక్షుడు విద్యాసాగర్ రావు మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్**
**బీర్‌పూర్, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం లో బీఆర్ఎస్‌పార్టీ జిల్లాఅధ్యక్షులు విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ , మార్క్ ఫెడ్ చైర్మన్ లోక్ బాపురెడ్డి లు పర్యటించి అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యం సెంటర్లను సందర్శించారు. పర్యటనలో భాగంగా నర్సింహుల పల్లె గ్రామంలోని ఐకెపి మరియు పాక్స్ సెంటర్లోని వరి ధాన్యాల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అకాలవర్షాలకు వరిధాన్యం తడిచి ముద్దైతే ఏఒక్క అధికారి గాని నాయకుడు గాని పట్టించుకునే నాధుడే లేడు అని అన్నారు. కల్లలోకి రాజకీయం చేయడానికి రాలేదు రైతుల కష్టం బాధ చూసి వచ్చామని అన్నారు .ఒకపక్క రైతులు అరిగోస పడుతుంటే రేవంత్ రెడ్డి కి అందాల పోటీలు అవసరమా అని అన్నారు. కెసిఆర్ గారి హయాంలో 24 గంటల కరెంటు నీళ్లు ఇచ్చి చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకున్న నాయకుడు కేసీఆర్ గారు అని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని నీళ్లన్నీ సముద్రంలోకి వదిలి కేసీఆర్ గారిని బద్నాం చేయాలని చూస్తున్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని అన్నారు ప్రభుత్వంపై తిరగబాటు రైతులతోనే మొదలైందని, త్వరలోనే రైతులు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు .ఓట్ల కోసం ప్రతి ఇల్లు తిరిగిన నాయకులు రైతులకు కష్టాలొస్తే ఇప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంటు లేకున్న కూడా రైతులు కష్టపడి పంట పండిస్తే సకాలంలో వరి ధాన్యం కొనుగోలు చేయలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి రైతుల్ని ప్రజల్ని మోసం చేశారని అన్నారు. కాలంతో పాటు ప్రభుత్వం కూడా రైతులపై పగ పట్టిందని అన్నారు .తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు .బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా రైతులకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల అధ్యక్షుడు తెలు రాజు మాజీ పాక్స్ చైర్మన్ మెరుగు రాజేశం, మాజీ సర్పంచ్ భూమన్న పాక్స్ డైరెక్టర్ సతీష్ మాజీ వర్డ్ మెంబర్ సుధాకర్ నాయకులు శ్రీనివాస్, సుదర్శన్ లక్ష్మీ నారాయణ సుధ రమేష్ అన్నం రాజేందర్ రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ**
**జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త:**



నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలను పరిష్కారానికి కార్యవర్గంతో కలిసి కృషి చేస్తానని జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణ అన్నారు. జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, అదనపు కలెక్టర్ లత, ఆర్డీఓ మధుసూదన్ లను, ఇతర ఉద్యోగ సంఘం నాయకులను కార్యదర్శి నారాయణ తో పాటు మర్యాదపూర్వకంగా కలిశామని అరుణ తెలిపారు. జగిత్యాలలో ఆదివారం నూతన అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్నా సమస్యలు, న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. మా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర నాయకత్వం, జిల్లా కార్యవర్గంతో కలిసి కృషి చేస్తానని అరుణ పేర్కొన్నారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకత్వం, జిల్లాలోని ప్రతి నాల్గవ తరగతి ఉద్యోగులకు ఈ సందర్భంగా అరుణ కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ శాఖలో పని చేస్తున్న అరుణ గతంలో రాష్ట్ర కమిటీలో 4ఏళ్ళు పనిచేయగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీలో కార్యదర్శిగా ముడున్నర ఏళ్ళు పనిచేసి ఉద్యోగుల్లో మంచి గుర్తింపు తెచ్చుకుని జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. అరుణ, కార్యదర్శి నారాయణ లతో పాటు నూతన కార్యవర్గం ఎన్నిక కావడం పట్ల ఉద్యోగ సంఘాలు, ఉద్యోగులు తదితరులు అభినందనలు తెలిపారు.

## ప్రమాద బాధితుడు కు జగిత్యాల జిల్లా అవోప అధ్యక్షుడు ఆర్థిక చేయూత

**జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త:**



ప్రమాద వశాత్తు కోరుట్ల అర్బన్ కాలనీ వాసుడైన పల్లెర్ల శ్రీనివాస్ గారికి యాకిన్పూర్ శివారులో లారీ ఢీకొని 45 చోట్ల విరిగి ఆస్పత్రి లో చికిత్స పొంది ప్రస్తుతం ఇంట్లో మంచానికి పరిమితమైన తనకు, కోలుకోవడానికి ఆర్థిక సహాయం అందించాలని తల్లిదండ్రుల వేడుకోగా తను నిర్వహిస్తున్న వాసవి సేవా దళ్ జగిత్యాల మూడు గ్రూపు ల ద్వారా దాతలు రూపాయలు 47,040 లను సహాయం అందించగా వాటిని కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీయుత సురేష్ బాబు గారి చేతులమీదుగా బాధితుని తల్లిదండ్రులైన పల్లెర్ల వెంకన్న దంపతులకు ఈ రోజు అందజేయడం జరిగింది. నిరుపేదలకు తోచిన రీతిలో సహాయం అందించాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని, జగిత్యాల లో స్పెషల్ బ్రాంచ్ ఏ ఎస్ ఐ గా పనిచేస్తూ పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేసారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

**జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త:**



శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఆదివారం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు. సూర్య భగవానుని విశిష్టత ఆదివారం - సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. సూర్యదేవుని వారమంతట్లో మొదటి రోజు అయిన ఆదివారం ఆరాధిస్తారు. యింతంటి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో పాల్గొన వారు ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ వద్ద గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ల శంకర్, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్రావు, లత, ధర్మకర్తల భారతాల సాగర్, గీత, దేవదాస్, ప్రదీప్, రవీందర్ రాజు, మల్లారెడ్డి, సత్యనారాయణ, అర్చకులు చిలక ముక్కు నాగరాజు భక్తులు పాల్గొన్నారు.

## హరిత హోమ్స్ కాలనీ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

జగిత్యాల, మే 25: హరిత హోమ్స్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తానని, నిధుల కేటాయిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. తమ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తులసి నగర్ (పల్లి గ్రౌండ్) కు చెందిన హరిత హోమ్స్ అసోసియేషన్ కాలనీవాసులు ఆదివారం జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ను క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించిన తదుపరి హరిత హోమ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ పరిచయం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ , సిసి రోడ్లు, కరెంట్ పోల్స్ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని ఈ సమస్య ల పరిష్కారం కోసం తప్పక కృషిచేస్తానన్నారు. అలాగే కాలనీ అవసరానికై కావాల్సిన నిధులను త్వరలోనే మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను శాలువా, పుష్పగుచ్ఛంతో కాలనీవాసులు సత్కరించారు. కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ ఆరుముళ్ల పవన్, కాలనీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, సమెంద్ల రాజేష్ ,ఆర్థిక కార్యదర్శి కాసం రాజశేఖర్, ఉపాధ్యక్షులు భీమనాతి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి దాత్రిక రాజు, గౌరవఅధ్యక్షులు నూనె శ్రీనివాస్, నల్లెల మల్లేశం చింత చంద్ర శేఖర్, జెట్టి శ్రీనివాస్, ప్రకాశ్ , భువనగిరి శ్రీధర్, బల్లూరి సత్యం రావు , అన్నమనేని శ్రీనివాస్ రావు, మాధవ్, రంజిత్ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని 199798 సంవత్సర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలురు, బాలికలు విద్య భారతి, గీతా విద్యాలయం పాఠశాలల బాల్య తరగతి స్నేహితులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున జస్టిస్ కుమారయ్యా కళ్యాణ మండపంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గురువులందరికి స్వాగతం పలుకుతూ స్థానిక బస్టాండ్ ఆవరణ నుండి ర్యాలీగా త్రివిధ దళాల అమరులకు నివాళిగా త్రివర్ణ పతాకాలతో అంగడి బజార్ వరకు చేరుకొని పూలతో, కొవ్వొత్తులతో నివాళులర్పించి అనంతరం ర్యాలీగా జస్టిస్ కుమార్ ఫంక్షన్ హాల్ లోకి చేరుకున్నారు. గురువులను వేదికపైకి పూలతో స్వాగతం పలికి సత్కరించారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఆనందించారు. ఒకే వేదికపై విద్యార్థులు, గురువులు ఐక్యతగా ఉండడం ఆనందింప చేసిందని అన్నారు.

## పుష్కరాల సౌకర్యాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**కలెక్టర్ రాహుల్ శర్మకు సూచించిన**
**విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహామూర్తి**
**జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత మొట్టమొదటిసారి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతీ నది పుష్కరాల ఏర్పాట్ల గురించి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు భోజన పల్లి నరసింహామూర్తి చర్చించారు. ఘాట్లు, మహిళల స్నానాల కోసం ఏర్పాటు చేసిన వసతులు, ట్రాఫిక్ సమస్య ఇతర వసతులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. కలెక్టర్ రాహుల్ శర్మ.. విశ్వహిందూ పరిషత్ నేతల సమస్యల పై సానుకూలంగా స్పందించారు. అనంతరం నరసింహామూర్తి కుటుంబ సభ్యుల తో పాటు, విశ్వహిందూ పరిషత్ గోరక్ష ప్రాంత హోలీ సభ్యులు రాధాకృష్ణారెడ్డి గోదావరి, ప్రాణహిత, అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నదులత్రివేణి సంగంలో ఆదివారం పుష్కర స్నానం చేశారు. అనంతరం దక్షిణ కాశీగా పేరుందిన కాళేశ్వరం, ముక్తేశ్వరం స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందూ బంధువులకు శుభం కలిగేలా చూడాలని భగవంతుడిని ప్రార్థించారు.

# నిరుపేదలందరికీ స్వంత ఇల్లు ప్రభుత్వం ధ్యేయం

## జువ్వాడి కృష్ణారావు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద లందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిం చాలనేదే తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయ కత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు. ఆదివారం మండలం ఎర్రపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై నిర్మాణ దశలో ఉన్న ఇండ్లను పరిశీలించిన అనంతరం లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులు ఆనందంగా ఇంటి నిర్మాణాలు చేసుకోవాలని నిబంధనల మేరకు ఇంటి నిర్మాణాలు చేసుకున్న ప్రతి ఒక్కరికి సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని అన్నారు. ఇండ్ల మంజూరులో గాని, బిల్లుల చెల్లింపులో గాని ఎలాంటి అవినీతికి తావు ఉండకూడదని అన్నారు. లబ్ధిదారులు నిబంధనల మేరకు ఇల్లు నిర్మించు కోవాలని సూచిం చారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే 94401 52929 నెంబర్ కు ఫోన్ చేయాల్సిందిగా కోరారు. ఆయన



వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, సేవ దళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్, డైరెక్టర్ బుస రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు బైరి జగన్, నారాయణ, నరేష్, రమేష్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో బ్లాక్ బెల్ట్, బ్రౌన్ బెల్ట్ సాధించిన మెట్‌పల్లి కరాటే విద్యార్థులు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఆర్గనైజేషన్ నుండి 12 మంది విద్యార్థులు బ్లాక్ బెల్టు పరీక్షలో పాల్గొన్నారు. ఇందులో మెట్పల్లి పట్టణానికి చెందిన పదిమంది విద్యార్థులు 24.05.24 శనివారం జె.కె.ఏ ఇండియా జపాన్ కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యా లయం హైదరాబాదులో జరిగిన బెల్ట్ పరీక్షా కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ మాస్టర్ అధ్వర్యంలో నిర్వహిం చిన బ్లాక్ బెల్ట్ బెల్ట్ పరీక్షలో మెట్ పల్లి కేంద్రానికి చెందినా ఐదుగురు విద్యార్థులు వి. శ్రివస్తావ్, జి. శ్రేయాన్ కార్తిక్, జి. శ్రికేష్, ఎ. కృతిక్, వి. శ్రీనిధి లు బ్లాక్ బెల్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉత్తీర్ణత సాధించారు. అలాగే అంతర్జాతీయ జపాన్ బ్రౌన్ బెల్టు పరీక్షలో అయిదుగురు విద్యార్థులు ఎస్. హర్షిని బి.హిరణ్య ఎం. నిఖిల్, బి. చైతన్య వి. శ్రీకృపలు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తెలంగాణా రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ లు సర్టిఫికేట్లు, అవార్డులు అందజేసారు. అనంతరం విద్యార్థుల బ్లాక్ బెల్ట్ సాధనకు శిక్షణను ఇచ్చి కృషి చేసి శిక్షకులను ఘనంగా సన్మానించి, అభినం దించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు వంశీ నాయుడు, ప్రశాంత్, కృష్ణా, భగవత్, విద్యార్థులు, తల్లిద ండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని గోవిందారం గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం నిరుపేద కుటుంబానికి చెందిన కంది పోశాలు అనారోగ్యంతో చనిపోయాడు. పోషాలు కు ముగ్గురు కుమారులు చిన్న పిల్లలు, భార్య ఉన్నారు. కుటుంబం మొత్తం పూట గడవని స్థితిలో ఉండి, పూరి గుడిసెలో నివాసం ఉన్న విషయం ఆలయన్స్ క్లబ్ దేశాయిపేట క్లబ్ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి కి తెలియగా, జిల్లా ప్రతినిధులకు తెలిపారు. స్పందించిన వారు ఆదివారం రోజు రూ. 27వేల ఆర్థిక సహాయం పోషాలు కుటుంబానికి అందించారు. క్లబ్ సభ్యులను గ్రామస్థులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ ఇంటర్నేషనల్ లీడర్ అలై కటుకం రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్లబ్స్ విస్తరిస్తూ అలయన్స్ సభ్యుల ద్వారా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ మల్టిపుల్ జాయింట్ ట్రెజరర్ కటుకం సురేందర్, జగిత్యాల జిల్లా గవర్నర్ బండ్ల గజానందం, జగిత్యాల జిల్లా ఉప గవర్నర్ కటుకం రాజశేఖర్, జిల్లా సెక్రటరీ కొక్కుల శంకర్, జిల్లా ప్రతినిధులు దాసరి గంగాప్రసాద్, కొప్పేల భూమారెడ్డి, నాయిని రాజు పాల్గొన్నారు

# ప్రమాద బాధితుడు శ్రీనివాస్‌కు జగిత్యాల అవోపా అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ ఆర్థిక చేయూత

కోరుట్ల, ప్రభాతవార్త:




పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన పల్లెర్ల శ్రీనివాస్ కు కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన యాకిన్పూర్ శివారులో లారీ ఢీకొనగా, 45 చోట్ల విరిగి ఆస్పత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంట్లో మంచానికి పరిమితమయ్యాడు. శ్రీనివాస్ కోలుకోవడానికి ఆర్థిక సహాయం అందించాలని తల్లిదండ్రుల వేడుకోగా తను నిర్వహిస్తున్న వాసవి సేవా దళ్ జగిత్యాల మూడు గ్రూపు ల ద్వారా దాతలు రూ. 47వేల 44 లను సహాయం అందించగా, అట్టి నగదును కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు చేతులమీదుగా బాధితుని తల్లిదండ్రులైన పల్లెర్ల వెంకన్న దంపతులకు ఆదివారం అందజేశారు. నిరుపేదలకు తోచిన రీతిలో సహాయం అందించాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని, స్పెషల్ బ్రాంచ్, జగిత్యాల లోఏఎస్ఐగా పనిచేస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కేసముద్రం, మే 25, ప్రభాతవార్త

కేసముద్రం లోని ఎస్ వి వి హైస్కూల్ ఆవరణలో 2000-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. హైస్కూల్ హెచ్ ఎం ఎడ్ల అశోక్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరినీ ఇలా చూస్తుండటం ఆనందంగా ఉందని విద్యార్థులంతా ఉన్నత స్థాయికి ఎదిగి ఇలా గురువులను సత్కరించడం సంతోషకర విషయమని అన్నారు. ప్రతి విద్యార్థి కూడా మంచి మార్గం వైపు పయనించాలని, పట్టుదలతో సాధించలేనిది ఏదీ లేదని చెప్పారు. మీరు మీ పిల్లలని మీ లాగే ఉన్నత శిఖరాలకు ఎదిగేలా ప్రోత్సాహం అందించడంతో పాటు తల్లిదండ్రులను గౌరవిస్తూ వారిని మరువరాదని అన్నారు. నేను అనే భావన పక్కన పెట్టి మనం, మన దేశం అనే భావన పెంపొందించు కోవాలని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా కలిసి ఆయనను ఘనంగా సత్కరించారు.

# మెట్‌పల్లి వార్త

## ఇబ్రహీంపట్నంలో తిరంగా ర్యాలీ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఆపరేషన్ సింధు విజయవంతం అవడంతో జాతీయ జెండాను పట్టుకొని జోహార్లు అంటూ బిజెపి నాయకులు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో తిరంగా యాత్రను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బిజెపి మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి మాట్లాడుతూ అమరులకు ఘన నివాళి, ఆపరేషన్ సింధురు దేశ ప్రజలందరికీ గర్వకారణమైన విజయమని కొనియాడారు. దేశ భద్రతను కాపాడేందుకు వివిధ దళాల సంకల్పాన్ని ఈ ఆపరేషన్ పునరుద్ధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి పీస్ రాజేందర్, ప్రధాన కార్యదర్శులు సుంచు రణధీర్, పతంగి వెంకటేష్, జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి, ఆకుల గోపాల్, ఉపాధ్యక్షులు ఇల్లెందుల తిరుమల చారి, కార్యదర్శి శ్రీనివాస్, బోడ నవీన్ రెడ్డి, రాజిరెడ్డి, గోపాల్, శ్రీకాంత్, పవన్, సురేష్ తదితరు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ జెడ్పిటిసి

మల్లాపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సబ్ ప్లాన్ పథకం కింద 12 లక్షల రూపాయలతో మంజూరైన నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను ఆదివారం మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ వరకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సహకారంతో ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ నాయకులు కోడూరి బిక్షపతి, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఏకగ్రీవం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని సుద్దాల గ్రామ అంబేద్కర్ మాల కుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మాసం జనార్ధన్, ఉపాధ్యక్షులుగా కాదాసు నర్సయ్య, కార్యదర్శిగా కాయతి కరుణాకర్, కార్యవర్గ సభ్యులుగా మాసం దేవనంది, నీరటి సంజీవ్, నీరటి రమేష్, కొంపల్లి లింగయ్య తదితరులున్నారు.

సిరిసిల్ల వార్త

# ముఖ్యమంత్రి ఫోటో పెట్టి ప్రోటోకాల్ గురించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడాలి

*..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*



.నెలకు ఒకసారి సిరిసిల్లకు వచ్చే కేటీఆర్ కు ప్రోటాకాల్ ఎందుకని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగేల రాజు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో పెట్టని మీరా ప్రోటోకాల్ గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ప్రజల్లో ఉండని నాయకుడికి ప్రోటోకాల్ ఎందుకని ప్రశ్నించారు. బిఆర్ఎస్ లీడర్ సైతం ఆలోచన చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలవకపోయినా అధికార పార్టీ నేతగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలే తన ప్రోటోకాల్ గా పనిచేస్తున్న వ్యక్తి సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన కేటీఆర్ బాధ్యత మరిచి గాలికి తిరుగుతుంటే ప్రజల పట్ల తనకున్న బాధ్యతను కేకే మహేందర్ రెడ్డి నిర్వర్తిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని బర్త్డేపార్టీలకు, మందు బాబులకు అడ్డగా మారిందని ఆరోపించారు.ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు అండగా ఉంటే బిఆర్ఎస్ నేతల కళ్ళు మండుతున్నాయని వెల్లడించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టకపోతే కాంగ్రెస్ నేతలందరూ కదిలొచ్చి ప్రోటోకాల్ ప్రకారం సీఎం ఫోటో పెడతామని హెచ్చరించారు. అధికార పార్టీ కార్యక్రమంలో కెసిఆర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నప్పుడు ఎక్కడికి పోయింది ఈ ప్రోటాకాలని ప్రశ్నించారు. ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేదంటే ప్రజలే ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు సాయి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు చోటు, వినోద్, శ్రీనివాస్, అనిల్, దేవదాస్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్లకు బస్సు ప్రారంభం

*గంభీరావుపేట, ప్రభాతవార్త*



:గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామానికి ఆదివారం బస్సు ప్రారంభించారు. గ్రామం మీదుగా బస్సులు లేకపోవడంతో స్థానిక గ్రామస్థులు ఎదురుకొంటున్న సమస్యలను గ్రామ శాఖ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి ప్రజాప్రతినిధులకు, రవాణా శాఖ అధికారులకు ద్రుష్టి కి తీసుకెళ్లడంతో సానుకాలంగా స్పందించిన సిరిసిల్ల డిపో కు చెందిన పల్లె వెలుగు బస్సు ను ప్రారంభించారు. కరోన తో గ్రామానికి దూరమైన బస్ సౌకర్యం రాష్టంలోని ప్రజా ప్రభుత్వంలో బస్సులు పునరుద్ధరించడం గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామం నుండి బస్సు సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల పరిస్థితిని గమనించి బస్సుల పునః ప్రారంభం కోసం కృషి చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముచ్చర్ల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు వంగ రాఘవేందర్ రెడ్డి, మాజీ ఏంపీటీసీ అవునూరి లక్ష్మయ్య, కార్యకర్తలు గుమ్ముల రాజాం, యడారాపు పోషయ్య, కుంట రాజా మల్లయ్య, అవునూరి రమేష్, మెతుకు నర్సింలు, సుధాకర్ రెడ్డి, నర్సయ్య,శంకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. సిరిసిల్ల నుండి బయలుదేరిన బస్సు వేములవాడ నుండి ముచ్చర్ల మీదుగా పోతారం నుండి దుబ్బాకకు వెళ్లనుంది. తిరిగి ముచ్చర్ల నుండి సిరిసిల్లకు వెళ్లనుంది.

# అధికార,ప్రతిపక్ష పార్టీల మధ్య ప్రోటోకాల్ రచ్చ బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*



అధికారిక కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ పోటో పెట్టకపోవడం పట్ల తంగళ్ళపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సిరిసిల్ల పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం అధికారికంగా జరుగుతున్న క్రమంలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ పోటో లేకపోవడం ఏంటని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు.కార్యక్రమ ఆవరణలోకి వస్తారనే సమాచారంతో బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.ప్రోటోకాల్ పాటించకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను అనగాదొక్కే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు మండిపడ్డారు.పోలీస్ స్టేషన్ కు తరలించిన వారిలో మాట్ల మధు,సిలివేరీ చిరంజీవి,బండి జగన్,కడారి నవీన్ రెడ్డి,గుండు ప్రేమ్,నందగిరి భాస్కర్ గౌడ్,అఫ్రోజ్ తదితరులున్నారు.

# అప్పుడు బరోసా..ఇప్పుడు బాసట.

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.గత కొన్ని నెలల క్రితం తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలని గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ఇంటికి వెళ్లే సమయంలో గుండె పోటుతో మరణించిన జక్కనిమహేష్ మరణ వార్త తెలుసుకొని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి రూ.50000 రూపాయలు ఆర్థిక సాయం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,కేకే మహేందర్ రెడ్డి లు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పట్టాను మృతుడు మహేష్ భార్యకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ చోటు, సత్తు శ్రీనివాస్ రెడ్డి లు అందజేశారు.అనంతరం సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ లకు మహేష్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు..



# బిజెపి ఆధ్వర్యంలో తిరంగ్ ర్యాలీ

*మాడుగులపల్లి, మే 25ప్రభాతవార్త*

మండల కేంద్రంలో, బిజెపి (భారతీయ జనతా పార్టీ) మండల అధ్యక్షుడు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో పహల్గామ ఉగ్రవాదుల దాడిలో,అమాయక టూరిస్టుల పై దుండగులు జరిపిన కాల్పులకు,ప్రతి చర్యగా పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం ఉగ్ర మూఖలనుఅంత మోందించిన,భారత ఆర్మీ జవాన్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేసిన తిరంగ యాత్ర విజయోత్సవ ర్యాలీని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మ కంటి నరసింహ, జిల్లా యువమోర్చా నాయకులు కడియం సైదులు, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్,ఉపాధ్యక్షులు ఆవుల చంటి, సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల నాగరాజు, దాసరి యాదగిరి,రాజా వరపు గురుస్వామి, పల్నాటి రామిరెడ్డి పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి, బోలగాని ప్రభాకర్ గౌడ్, బూత్ అధ్యక్షులు కడారి వెంకటరెడ్డి, నల్లబోతు సైదులు, చిమట మహేష్, తిరుమల రంజిత్ వీరస్వామి, వీరయ్య విద్యాసాగర్ యువత పాల్గొన్నారు.




# బియ్యం వితరణ

*సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త*



పట్టణంలో ని వెంకంపేట్ కు చెందిన నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన సర్వ శారద గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం స్థానిక మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు వారి కుమారుడు సర్వ శంకర్ ని, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలోగడ్డం వెంకటేష్, ఎర్రం(బస్సు) మల్లయ్య, కోడూరి మల్లేశం, కాశెట్టి రాము , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ముగిసిన శిక్షణా కార్యక్రమం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం ఆదివారముతో ముగిసినట్లు విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.5 రోజులుగా శిక్షణా శిబిరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించామన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న విషయాలను పాఠశాలలలో అమలుచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందుతుందనే అభిప్రాయంను తల్లిదండ్రులకు కలిగించాలని సూచించారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు విద్యనందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి లు సందీప్,హరీందర్ రెడ్డి, బ్రహ్మాచారి, అరవింద్, రమేశ్ లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహం కు భూమిపూజ

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*



.తంగళ్లపల్లి మండలం లక్ష్మీ మ్రపూర్ గ్రామం లో వీరబోయిన ఉమ రాణి కి రాష్ట్ర ప్రభుత్వం ద్వారామంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరేపల్లి బాలు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గృహ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు.ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయలతో పాటు,ఉచిత ఇసుకను అందివ్వడం జరుగుతుందన్నారు.ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని పేర్కొన్నారు.అనంతరం లబ్ధిదారులు నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసు అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,గ్రామ అధ్యక్షులు చందు,ఇందిరమ్మ కమిటీ నాయకులు లక్ష్మీ మ్రపతి గౌడ్,వెంకట రెడ్డి,ప్రశాంత్,రామస్వామి,గ్రామ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించడమే లక్ష్యం

## విద్యా,ఆరోగ్య రంగాలకు పెద్దపీఠ

## ప్రభుత్వపరంగా వైద్యులకు అండగా ఉంటాం

## "తానాకాన్" 11వ రాష్ట్ర సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

తెలంగాణను సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని,అందులో భాగంగానే విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ హాస్పిటల్స్,నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ప్రతిమ మల్టీప్లెక్స్ లో నిర్వహించిన 11వ వార్షిక సదస్సు ముగింపు కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం సేవా దృక్పథంతో కూడినదని, వైద్యులు సమాజ శ్రేయస్సు కోరుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో వైద్య రంగ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామన్నారు. వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. సదస్సులో వైద్యులు ఇచ్చిన సూచనలు సలహాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి సమస్యలపై సుదీర్ఘంగా చర్చించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసేలా చూస్తానని అన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, అనుమతులు, లైసెన్స్ తదితర పరిపాలన సంబంధిత సమస్యలపై వైద్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరిస్తుందని తెలిపారు. వైద్యులు సమాజంలో ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారో ప్రభుత్వానికి బాగా తెలుసని, వైద్యులకు అండగా నిలబడడం తమ బాధ్యత అని అన్నారు. తానాకాన్ పదకొండవ రాష్ట్ర సదస్సు ద్వారా వైద్యులు తమ సమస్యలను సమగ్రంగా చర్చించుకోవడం హర్షణీయమని, ఇలాంటి వేదికల ద్వారా ప్రభుత్వానికి చక్కటి సూచనలు అందించే అవకాశం కల్పిస్తాయన్నారు. వైద్యులు సూచించిన సమస్యలను జిల్లా స్థాయిలో పరిష్కరించేందుకు కలెక్టర్లతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దిశగా విద్యా, ఆరోగ్యరంగాలకు ప్రాధాన్యత ఇస్తూ భారీ స్థాయిలో మార్పులు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి మార్గంలో తీసుకెళ్లే విద్య, వైద్యరంగాల పై ప్రత్యేక దృష్టి సారించమన్నారు. విద్యారంగ అభివృద్ధికి సంబంధించి అన్ని వర్గాలకు విద్యాసదుపాయాలు అందేలా పలు నూతన విధానాలను అమలు చేస్తున్నామని ,ఇప్పటికే వాటి అమలులో స్పష్టమైన పురోగతి కనిపిస్తోందని అన్నారు. వైద్యరంగంలో కూడా ప్రజల ఆరోగ్యాలు కాపాడేలా అవసరమైన మార్పులను చేపట్టామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు పెంచి నిపుణుల సేవలను అందుబాటులోకి తీసుకవస్తామన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, డాక్టర్ హరిష్‌బాబు , డాక్టర్.సంజయ్ కుమార్, డాక్టర్.సంజయ్(కోరుట్ల ఎమ్మెల్యే) మాట్లాడుతూ సామాన్యలకు అతి తక్కువ ధరలో వైద్యం అందిస్తున్న చిన్న, మధ్యతరగతి ఆస్పత్రులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాయని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారి సమస్యలును పరిష్కరించాలని కోరారు. వాటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సదస్సులో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్డీవో మహేశ్వర్, తానాకాన్ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్‌కతారి, ఆర్గనైజింగ్ చైర్మన్ ఎలగందుల శ్రీనివాస్,కార్యదర్శి చాట్ల శ్రీధర్, ఆర్గనైజింగ్ ట్రెజరర్,డాక్టర్ రాజకుమార్,ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్,తదితరులు పాల్గొన్నారు.







# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి ప్రతిష్టాత్మక వెంకట్ ఫౌండేషన్ వై.రఘునాథం ఎక్సలెన్స్ అవార్డు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నందుకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా.వి. నరేందర్ రెడ్డి,ప్రతిష్టాత్మక వెంకట్ ఫౌండేషన్ వై.రఘునాథం ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నట్లు ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు.ఆదివారం కరీంనగర్ శివారులోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో వెంకట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వేడుకలో రిటైర్డ్ ఐపిఎస్ పూర్వ జాయింట్ డైరెక్టర్ సిబిఐ వివి లక్ష్మీనారాయణ,ఇతర అతిథుల చేతుల మీదుగా వెంకట్ ఫౌండేషన్ వై రఘునాథం ఎక్సెంట్ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యార ంగానికి మార్గదర్శకంగా నిలుస్తున్నందుకుగాను, ఎంతో మంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా అత్యుత్తమ విద్యను అందిస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగాలలో సమూలమైన మార్పులు తెస్తున్నందుకు వై.రఘునాథం ఎక్సెంట్ అవార్డు ప్రదానం చేసినట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా విద్యారంగానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా అత్యుత్తమ సేవలను అందిస్తున్నామని వివరించారు.




# 1995-96 బ్యాచ్ జ్ఞాపకాల వెల్లువ

## -- ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ లో 1995-96 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారికి విద్యాబుద్ధులు నేర్పిన ప్రధాన ఉపాధ్యాయులు సుఖదేవ్, రాం భాస్కర్, రాజు, రాజమౌళి, నారాయణ, శ్రీనివాసరావు, డేవిడ్ ఎడ్వర్డ్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు స్వాగతం పలికిన అనంతరం పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులు వారి విద్యార్థి జీవితంలోని అనుభవాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి తరగతిలోని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగూర్ల సంపత్, మాట్ల కుమారస్వామి, కనుకుంట్ల శ్రీనివాస్, మిట్టపల్లి కిరణ్ కుమార్ తదితరులు 1995 -96 విద్యా సంబంధ సంవత్సరానికి సంబంధించిన అందరూ విద్యార్థులు పాల్గొని జిల్లా పరిషత్ సెకండరి స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

# ఫాస్ట్ ఫుడ్ తో పరేషాన్

( పరకాల ప్రభాత వార్త)

పరకాల పట్టణంలో పలు హోటళ్లలో కుళ్లిన మాంసం.. చెడి పోయిన కోడి గుడ్లు.. పాడైన కూరగాయలతో వంటకం.. ఇది పట్టణంలోని కొన్ని హోటళ్లలో పనితీరు.. ఆకలితో హోటళ్లలో భోజనం చేసేందుకు వెళ్లిన వారు.. పాడైన ఆహారాన్ని తింటూ రోగాల పాలవుతున్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో పల్లెలు, పట్టణాల్లో సీజనల్ వ్యాధుల భయం కనిపిస్తోంది. ఈ సమయంలో కల్తీ ఆహారం తీసుకున్నా.. నాణ్యతా ప్రామాణాలు పాటించని చిరుతిండ్లు తిన్నా రోగాల భారిన పడక తప్పదు. నాసీరకం, కల్తీ పదార్థాలు, సరుకులతో వంటలు చేస్తున్నారు. దీంతో అనేక మంది ప్రజలు అనారోగ్య పాలై ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇంత జరుగుతున్న పట్టించుకోవాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్ లాంటి అధికారులు పత్తకు లేకుండా పోయారు. దీంతో హోటళ్ల యజమానులు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైందని ప్రజలు ఆరోపిస్తున్నారు.అయితే ఫుడ్ ఆఫీసర్ల విభాగం, ఆరోగ్య విభాగం అధికారులు కొంత మంది మామూళ్ల మత్తు వీడటం లేదు. హోటళ్ల తీరుపై ఫిర్యాధులు అందుకున్నా తనిఖీలు మాత్రం చేయడం లేదు. దీంతో పరిస్థితి అదుపుతప్పిందని అనేక మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొన్ని సంస్థలను యాప్ ల ఆధారంగా ఇళ్లకు ఆహారాన్ని చేరవేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. హోటళ్లు, దాబాలు ప్రమాణాలకు అణుగుణంగా ఆహారాన్ని వండి విక్రహిస్తున్నాయి. కానీ అనేక మంది కనీస ప్రామాణాలు పాటించడం లేదు. చాలా మంది యాజమానులు ఒక్కసారే మటన్, చికెన్ పట్టుకు వచ్చి ఫ్రీజ్ లో పెడుతున్నారు. దానిని పది రోజులకు పైగానే ఉంచడం.. ఫ్రిజ్ లు కూడ సరింగా పనిచేయక పోవడంతో చికెన్, మటన్ కు బూజు వచ్చి కుళ్లి పోతోంది. వచ్చిన బూజును తొలగించి పాడైన మాంసాన్ని మసాలతో వేడివేడిగా వండి విక్రహిస్తున్నారు. ఇంకొందరు తక్కువ ధరకు వస్తున్నాయన్న ఉద్దేశంతో కుళ్లిన కోడి గుడ్లను తెచ్చి వండి హోటల్ కు వచ్చిన వారికి సరఫరా చేస్తున్నారు. ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు పేర్కొంటున్నారు.తినే ముక్క భద్రమేనా...మనం తింటున్న మాంసం ఎంత భద్రం. ఇది హోటళ్లో భోజనం చేస్తున్న వాళ్ళ సవా లక్ష ప్రజల ప్రశ్న. హోటళ్లలో బోజనం చేసే భోజన ప్రియులు ఆందోళన చెందుతున్నారు. దళారులు కక్కుర్తి పడి రోగాలు వచ్చిన జీవాలను తెచ్చినా.. కల్తీ మాంసం అమ్ముతున్నారు. అమ్మినా ఇక్కడ పర్యవేక్షించాల్సిన వ్యవస్థ సక్రమంగా పనిచేయక పోవడంతో ఇక్కడి ప్రజలను ఆందోళనకు చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంతే కాకుండా ప్రజల విలువైన ప్రాణాలు కాపాడేందుకు ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.అడుగు పెడితే ఒట్టు... ఆహార తనిఖీ అధికారులు ఫుడ్ ఇన్స్పెక్టర్లు అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు ఎందరో వినియోగదారులు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా అధికారలు పట్టించుకున్న పాపాన పోవడంలేదని పలువురు ఆరోణలు చేస్తున్నారు. అయితే కొన్ని హోటళ్ళ యజమానులు నెల వారి మామూళ్లను ఇస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

కరీంనగర్ వార్త

## 50 శాతం రాయితీ పై జీలుగ విత్తనాలు అందుబాటులో సిద్ధం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం లోని రైతులకు రాయితీ పై జీలుగ విత్తనాలు మండలంలో 125 క్వింటాళ్ల పచ్చిరొట్ట ఎరువులు(జీలుగు విత్తనాలు) అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి రాజుల నాయుడు తెలిపారు. వీరు మాట్లాడుతూ పాక్స్, చిగురుమామిడిలో, 25 క్వింటాళ్ళు, డీసీ ఎం ఎస్, చిగురుమామిడిలో 50 క్వింటాళ్ళు డీసీఎం ఎస్ సుందరగిరిలో 50 క్వింటాళ్ళు అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక బస్తాకు పూర్తి ధర 4,276 రూపాయలు, 50 శాతం రాయితీ పోను రైతు 2138 రూపాయలు చెల్లించి తీసుకోవచ్చన్నారు. ఆసక్తిగల రైతులు రేపటి నుంచి పట్టా పాసుబుక్, ఆధార్ తో బాటు మొబైల్ నెంబర్ తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించగలరని వ్యవసాయ అధికారి రైతులను కోరుతున్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గంగుల

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 20 డివిజన్లో గల ఆరేపల్లిలో స్మశాన వాటికలో అభివృద్ధి పనులు,కల్వర్టు నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ భూమి పూజ చేశారు.పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే గంగులకు డివిజన్ వాసులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూడివిజన్ గతంలో గ్రామ పంచాయతీగా ఉండేదన్నారు. డివిజన్ వాసులకు స్మశాన వాటిక లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని..స్మశాన వాటిక నిర్మాణానికి 15వ ఫైనాన్స్ నిధుల నుండి సుమారు 49.50 లక్షల రూపాయలను వెచ్చించి అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. అదేవిధంగా ఆరేపల్లి నుండి రాణీపూర్ నగునూరు దుర్గామాత ఆలయానికి వెళ్లే దారిలో సాధారణ నిధుల ద్వారా సుమారు 12 లక్షల రూపాయలను వెచ్చించి కల్వర్టును నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నారైల ఆధ్వర్యంలో జూన్ రెండవ తేదీన అమెరికాలో, దలాస్ లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఆ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు, కరీంనగర్ జిల్లాకు చెందిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ లు,తాను హాజరవుతున్నట్టు తెలిపారు.టీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఇటీవల సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ఈ నెల 31న న్యూయార్క్ లో బిఆర్ ఎస్ ప్రిలిమినరీ సమావేశం ఉంటుందని తెలిపారు. సుమారు 12 రోజులపాటు ఈ పర్యటన ఉంటుందన్నారు.ఎమ్మెల్సీ కవిత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు రాసిన లేఖపై ఎమ్మెల్యే గంగుల మాట్లాడారు.బిఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్య బద్ధంగా ఉన్న పార్టీ అని ప్రతి ఒక్కరి అభిప్రాయాలను వారు తెలియజేయవచ్చునని.. కానీ బహిరంగ లేక రాయడం కాకుండా కెసిఆర్ కు వ్యక్తిగతంగా విషయాలను చెప్పి ఉంటే బాగుండు అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తాను కూడ ఏకీభవిస్తున్నట్టు తెలిపారు. కెసిఆర్ మాకు నాయకుడని.. వారి బాటలో ప్రతి ఒక్క కార్యకర్త నడుచుకుంటారన్నారు. కెసిఆర్ ఆదేశాలను పాటిస్తామన్నారు. కవిత పార్టీ పెట్టడంఅనేది ఊహాగానాలే అని కొట్టిపడేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర బిఆర్ ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు తుల బాలయ్య, జంగిలి సాగర్, జంగిలి ఐలేందర్ యాదవ్, దిండిగాల మహేష్, నాయకులు పిల్లి మహేష్ గౌడ్ మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మాజి సూడా డైరెక్టర్ నేతి రవివర్మ,ఆరేపల్లి గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపాలన అధికారుల నియామక పరీక్షను సమీక్షించిన కలెక్టర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ సప్తగిరి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామ పాలన అధికారుల(జి. పి.ఒ) నియామక పరీక్షను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదివారం సమీక్షి ంచారు. గత ప్రభుత్వం



రద్దు చేసిన వీఆర్వో, వీఆర్ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు, గ్రామాల్లో రెవిన్యూ సేవల పునరుద్ధరణ కోసం గ్రామ పాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. ఈ మేరకు జిపిఒ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వీఆర్వో, వీఆర్ఏలకు ఆదివారం సప్తగిరి కాలనీలోని జడ్పీహెచ్ఎస్ లో రాత పరీక్ష నిర్వహించారు. 189 మంది వీఆర్వో, వీఆర్ఏలు ఈ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకోగా 172 మంది పరీక్షకు హాజరయ్యారు. రాత పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న, హాజరైన అభ్యర్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంఅడిషనల్ కలెక్టర్ లక్ష్మీ ్మ కిరణ్, డీఆర్వో పవన్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, డివైఎస్ఓ శ్రీనివాస్, ఉన్నారు

## పూర్వ విద్యార్థుల 25 ఏళ్ల వేడుక

చిగురుమామిడి, ప్రభాత వార్త:

ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19992000వ సంవత్సర 10వ తరగతికి బ్యాచ్ కి చెందిన 105 మంది పూర్వ విద్యార్థులు, బోధించిన ఉపాధ్యాయులు ఆదివారం రోజున ఒకే వేదిక పై కలిశారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. బాల్యం లో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి పద్ధతుల గురించి చర్చించి ఆప్యాయ్యంగా



పలకరించుకున్నారు. 25 ఏళ్ల తరువాత అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొ ంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని వారికీ పూలమాలలు, శాల్వలు కప్పి, మెమంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసు కున్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లా సంగా గడిపారు.ఈ కార్యక్రమంలో గురువులు అంతయ్య,రమణయ్య, నారా యణ,ముని ప్రసాద్,రాము, ఆఫీస్ సభార్డినేట్ కనకయ్య పూర్వ విద్యార్థులు గుడికందుల సంపత్,ఆడెపు ఆంజనేయులు,తాజామాజీ ఉపసర్పంచ్ తోట సతీష్,దుస్స లక్ష్మ ణ్, రాము కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, హనుమాన్ల శ్రీనివాస్ రెడ్డి చింతపూల సంపత్, బొమ్మగాని రాజశేఖర్ గౌడ్, మధుసూదనే వెంకటేష్ బందేల శ్రీనివాస్,అప్పల వెంకటయ్య, అల్లంకి సంతోష్ చెప్యాల సంతోష్ రవి మునిగంటి రమేష్,కనపర్తి నరేంద్ర చారి,బండి మల్లేశం, అల్లంకి సంతోష్,తాటిపల్లి మంగ,వేముల స్వప్న, రజిత చింతపూల నీరజ స్వప్న,శ్వేత,స్వరూప, తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శంకరపట్నం, ప్రభాతవార్త:

మండలం పరిధిలోని మాధవ సాయి గార్డెన్ లో ఆదివారం 199293 లో తాడికల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకుని, వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకోవడం, గత జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం మరియు నూతన పరిచయాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురువులు రామయ్య, శ్యామ్ సుందర్, కాళిదాసు, నాగభూషణం, రామ్ రెడ్డి పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోరండ్ల పొదుపు సంఘం అధ్యక్షులు గా నాగపూరి శ్రీనివాస్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పోరండ్ల లో ఆదర్శ పురుషుల పొదుపు సహకార సంఘం 28వ వార్షిక మహాసభను పురస్కరించుకొని ఆదివారం సంఘ పాలకవర్గ ఎన్నికలు జరిపారు.. నూతన అధ్యక్షుడిగా రెండవసారి నాగపురి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బొజ్జ కొము రయ్య , పాలకవర్గ సభ్యులుగా మామిడిపల్లి శ్రీనివాస్, బొజ్జ రాజమౌళి, గడ్డం శ్రీకాంత్, సదిరే సంపత్ లు ఎన్నికయ్యారు..నూతన పాలక వర్గానికి సమితి అధ్యక్షుడు గుంటి వెంకటేష్ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సంఘ గనకుడు నూనె వెంకటేష్ , సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## రసమయి అసత్య ఆరోపణలు మానుకో..

### కాంగ్రెస్ నాయకుల ఫైర్...

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మానకొండూర్ నియోజకవర్గ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని తిమ్మాపూర్ కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండారి రమేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, మండల అధ్యక్షులు బండారి రమేష్, జిల్లా నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు. ఏదైనా ఉంటే ఆధారాలతో బయటపెట్టాలని.. లేదంటే నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే



కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. గత పదేళ్ల పాలనలో డబుల్ బెడ్ రూం ఇల్లు ఎంత మందికి ఇచ్చారని ప్రశ్నించారు.!! కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు మామిడి అనిల్, మీసాల అంజన్న, దావు సంపత్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగా రావు, మాచర్ల అంజయ్య గౌడ్, భూదారపు శ్రీనివాస్, పోలు రమేష్, రాములు యాదవ్, ఎలుక రాజు, రెడ్డిగాని రాజు తదితరులు ఉన్నారు.



# హుజూరాబాద్ వార్త

## మున్సిపల్ సిబ్బందికి బట్టల పంపిణీ..

### సామిల్ వ్యాపారి ప్రభాకర్ ఔదార్యం..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కష్టించి పనిచేసిన ప్రతి వ్యక్తి భగవంతుడు ఎదో ఒక రూపంలో సహాయం చేస్తుంటాడు అన్నది నానుడి. అక్షరాల ఇక్కడ అదే జరిగింది. నిత్యం పట్టణాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దే మున్సిపల్ కార్మికులకు ఒక ప్రముఖ సామిల్ వ్యాపారి తన కుమారుని పెళ్లి సందర్భంగా మున్సిపల్



కార్మికులు సుమారు 150మందికి విందు భోజనంతో పాటు నూతన వస్త్రాలను బహుకరించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సంఘటన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు అంటే అందరికి చులకనగా చూస్తుంటారు. అలాంటిది. ఒక ప్రముఖ సామిల్ వ్యాపారి రావుల ప్రభాకర్ శ్రీమతి దంపతుల కుమారుని వివాహానికి మున్సిపల్ కార్మికులకు ఆహ్వానం పంపి, వారిని సొంత కుటుంబ సభ్యులుగా భావించి తన కుమారుని వివాహం అనంతరం కుటుంబ సమేతంగా వచ్చిన మున్సిపల్ కార్మికులకు పురుషులు, మహిళలకు నూతన వస్త్రాలు అందజేసారు. ప్రభాకర్ కుమారుని వివాహానికి విచ్చేసిన ప్రముఖుల చేతుల మీదుగా మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ చేసారు. పెళ్లి విందుకు ఆహ్వానించడమే ఎంతో భారంగా భావించే నేటి తరంలో ప్రభాకర్ తన కుమారుని వివాహాన్ని పురస్కరించుకుని, కుమ్మరివాడ, ప్రతాపవాడ, ఫకీర్వాడ, శివాజీనగర్, హనుమాన్ టెంపుల్ ఏరియా, వరంగల్ రోడ్ ఏరియా, విద్యానగర్ ఏరియా, ప్రాంతాలకు చెందిన సుమారు రెండు వెయ్యిల మందికి పైగా ప్రజలను పెళ్లి వేడుకలకు ఆహ్వానించి, భోజనం ఏర్పాట్లు చేసారు. ప్రభాకర్ దంపతులు మున్సిపల్ సిబ్బందికి సుమారు 75వేలకు పైగా విలువ చేసే బట్టలను పంపిణీ చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నందుకు మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, మేధావివర్గాలు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

ఏదిఏమైనప్పటికి పట్టణాన్ని సుందరీకరణలో తన వంతుగా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను కుటుంబ సభ్యులుగా భావించడం పట్ల మేధావివర్గాలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ వేత్తలు ప్రభాకర్‌ను అభినందిస్తున్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ప్రతి నెల చివరి ఆదివారం జరిగే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని మోత్కులగూడెం 190 వ బూత్ అధ్యక్షులు తాటికంటి మల్లేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకురాలు, అడ్వకేట్ మదిర పద్మలత ఇంట్లో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు హాజరై కార్యకర్తలతో కలిసి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ తన మనసులోని మాటను దేశ ప్రజలతో పంచుకున్నారు. కాశ్మీర్ లోని పాహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత దేశ ప్రజలు మొత్తం ఏకతాటిపైకి వచ్చి పాకిస్థాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదులను అంతమొందించవాలని ప్రజలు వారిలోని ఆక్రోశాన్ని వివిధ రకాల నిరసనల రూపంలో వ్యక్తం చేశారు. దాని స్ఫూర్తితోనే భారత ఆర్మీ పాకిస్థాన్ దేశంలోకి వారి ఇళ్ళలోకి వెళ్లి ఉగ్రవాద సంస్థలను ధ్వంసం చేసి ఉగ్రవాదులను అంతమొందించి, సమర్థవంతంగా వారి లక్ష్యాన్ని పూర్తి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి శక్తి కేంద్ర ఇంచార్జ్ ఆకుల రాజేందర్, బూత్ అధ్యక్షులు తాటికంటి మల్లేష్, మదిర పద్మలత, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, కైలాసకోటి గణేష్, యగ్గని చందు, ఆకుల పోచయ్య, బిట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## దళితరత్న అవార్డు గ్రహీత పాండు కు సన్మానం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో దళితరత్న అవార్డు గ్రహీత బత్తుల పాండును బిసి ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరి శంకర్, సర్వాయిపాపన్న మోకుదెబ్బ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు



జక్కే వీరస్వామి గౌడ్ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొల్లూరి శంకర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల గొంతుక బత్తుల పాండు అని కొనియాడారు. అనంతరం జక్కే వీరస్వామిగౌడ్ మాట్లాడుతూ బత్తుల పాండు కు దళిత రత్న అవార్డు రావటం నాకు గర్వంగా ఉందని అన్నారు. ఈరోజు నా గౌడ జాతిని బిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోయి సేవ చేసే అవకాశం కల్పించి ఈ ప్రాంత బహుజన ఉద్యమానికి కారకుడు బత్తుల పాండు అని వీరస్వామిగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయిపాపన్న మోకుదెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్, జమ్మికుంట మండల కార్యదర్శి జక్కే రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు జీలుగా, పెసరు, పచ్చి రొట్టె ఎరువు విత్తనాలు వెంటనే సరఫరా చేయాలి

### -- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

రైతులకు జీలుగా, పెసరు, పచ్చి రొట్టె ఎరువులను వెంటనే సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు ఆన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ఖరీఫ్ సీజన్ లో రైతులకు పచ్చి రొట్టె విత్తనాలను సబ్సిడీ పై



వెంటనే అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే రైతులు అత్యధికంగా వరి సాగు చేస్తున్నారని అన్నారు. పచ్చి రొట్టె ఎరువుగా వాడే జీలుగ, పెసరు, విత్తనాలు సబ్సిడీపై కొనుగోలు చేసి ప్రతి యేటా మే నెల రైతులకు సరైన సమయం అన్నారు. ఈ సంవత్సరం రుతుపవనాలు ముందుగా వస్తున్నాయని వాతావరణ శాఖ పలుమార్లు సూచించినప్పటికి జూన్ నెల వస్తున్నా ఇప్పటి వరకు పచ్చి రొట్టె విత్తనాలను రైతులకు సరఫరా చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కరీంనగర్ జిల్లాలో పచ్చి రొట్టె ఎరువుగా వాడే జీలుగ విత్తనాలను సత్వరమే సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## గ్రామపంచాయతి కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి...

### -- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

గ్రామపంచాయతి కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు నిర్ణయించి అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందించాలని, ఆన్‌లైన్ లో పేర్లు నమోదు లేని కార్మికుల పేర్లు వెంటనే నమోదు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం జమ్మికుంట మండల కేంద్రంలో గ్రామపంచాయతి ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా కమిటి సమావేశం ఎలుకపల్లి సారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ హాజరై మాట్లాడుతూ కార్మికులు ఐక్యమత్యంతో ఏకమై పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని, అనేక పోరాటాల ద్వారానే కార్మికులకు హక్కులు లభించాయని, ప్రభుత్వాలు పాలకుల దయాదాక్షిణ్యాలతో ఏనాడు కార్మిక సమస్యలు పరిష్కారం కాలేదని, 2018లో 33 రోజుల సిఐటియు సమ్మె




పోరాటం ఫలితంగానే అప్పటి తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతి కార్మికులకు రూ. 8500 జీవో ఇచ్చిందని తెలిపారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కార్మికులకు జీతాలు పెరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందపరచినట్లు పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం అమలు చేస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, హామిని అమలు చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ఉద్యోగులు, కార్మికులు సమ్మెలు చేస్తామంటే రావాల్సిన కనీస సౌకర్యాలు అందించాలంటే తెలంగాణ ముఖ్యమంత్రి అప్పు పుట్టడం లేదు, డబ్బులు లేవు అనడం సరైనది కాదని, కార్మికులకు ఉద్యోగులకు జీతాలు పెంచితే ప్రభుత్వాలు ఏం లాస్ కావని, దివాలా తీయవని, ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని, అధికార దాహం కోసం, తలకి మించిన హామీలను ఇచ్చి అధికారమే ధ్యేయంగా పనిచేస్తేనే ప్రభుత్వానికి ఇబ్బందులు వస్తాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు కొత్తూరు మల్లయ్య, ఎండిగా రవీంద్రరావు, వద్దూరి లక్ష్మినారాయణ, లద్దునూరి కుమార్, మొలుగురి ప్రేమ్ కుమార్, బండి సమ్మయ్య, బొబ్బిలి రమేష్, రాములు, భద్రయ్య, రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి గ్రేట్ పీపుల్ మేనేజర్స్ అవార్డు అందుకున్న ధీరజ్..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్ యజమాని ఆడెపు సూర్యం-సంధ్యారాణి దంపతులు కుమారుడు ఆడెపు ధీరజ్ దేశ వ్యాప్తంగా నిర్వహించిన గ్రేట్ పీపుల్స్ మేనేజర్స్ ఆఫ్




ఇండియాలో ఆడెపు ధీరజ్ ఎంపికై జిఎంఐ సమ్మిట్‌లో అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 100 మంది గ్రేట్ పీపుల్స్ ఆఫ్ మేనేజర్ అవార్డుకు గాను పోటీ పడగా ఆడెపు ధీరజ్‌కు దక్కడం పట్ల పలువురు ధీరజ్‌కు అభినందనలు తెలిపారు. రెండు రోజుల క్రితం ముంబాయిలో నిర్వహించిన జిఎంఐ సమ్మిట్‌లో గ్రేట్ మేనేజర్ ఇన్స్టిట్యూట్ ఇన్ గ్రేట్ మేనేజర్స్ లీగ్ సమ్మిటివ్ 2025 ఇన్ టాటా థియేటర్ ఎన్సిపిఏలో ధీరజ్‌కు అవార్డుకు దక్కడం పట్ల హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిలు అభినందనలు తెలిపారు. ధీరజ్ ఎంపిక కావడం జిల్లాకే కాదు.. తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ధీరజ్ ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు, వ్యాపారులు పలువురు అభినందనలు తెలిపారు.

## ఎన్.కేశవరావు బూటకపు ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలి
- సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక

గోదావరిఖని, ప్రభాతవార్త.




సిపిఐ(మావోయిస్టు) పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఎన్.కేశవరావు బూటకపు ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిపిఐ(మావోయిస్టు) పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఎన్.కేశవరావు ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ ఎన్టీపీసీ సెంటర్‌లో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో నల్ల జెండాలతో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 2026 కల్లా మావోయిస్ట్ పార్టీని నిర్మూలిస్తామని ప్రకటించి కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న ఆపరేషన్ కగార్‌లో భాగంగా, నిరాయుధంగా ఉన్న మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఎన్.కేశవరావుతోపాటు 27 మందిని నారాయణ్‌పూర్ వద్ద ఎన్‌కౌంటర్‌లో చంపడం అత్యంత దుర్మార్గమైన విషయమని, ఇది ఇరువైపులా మరెంత మారణకాండకు దారి తీస్తుందోనన్న ఆందోళన ఆలోచనాపరులను కలవర పరుస్తున్నదని అన్నారు. ఒకవైపు దేశవ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, పలు రాజకీయ పార్టీలతో సహా మావోయిస్టులతో కాల్పుల విరమణ ఒప్పందం చేసుకొని చర్చలు జరపడం ద్వారా శాంతియుత వాతావరణం నెలకొల్పాలని విజ్ఞప్తులు చేస్తుంటే, ప్రభుత్వం అనాలోచితంగా, విచక్షణ రహితంగా వ్యవహరిస్తుండడం పట్ల తీవ్ర విచారాన్ని కలిగిస్తుందని, ఆపరేషన్ కగార్ పేరిట గత రెండు సంవత్సరాల కాలంలోనే, వివిధ ఎన్‌కౌంటర్లలో 500లకు పైగా మావోయిస్టుల, ఆదివాసుల మరణాలు సంభవించడం గమనిస్తే, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య ప్రక్రియల కంటే హింసాయుత, అణచివేత విధానాలకే మొగ్గు చూపుతుండడం ఫాసిస్టు ధోరణి తప్ప మరొకటి కాదని, ఇది దేశ భవిష్యత్ పట్ల పట్టింపు గల ఆలోచనాపరులను ఆందోళనకు గురి చేస్తుందని, ప్రభుత్వాలు మావోయిస్టు ఉద్యమం లేవనెత్తిన అంశాలను సానుకూల ధోరణితో అర్థం చేసుకోవడంలో విఫలమై, వారిపై ప్రభుత్వ సాయుధ బలగాలతో అణచివేతకు దిగిందని, ఫలితంగా, గత ఆరు దశాబ్దాల కాలంలో వేల సంఖ్యలో మావోయిస్ట్ విప్లవకారులతోపాటు, ప్రభుత్వ బలగాలు, పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఇప్పటికే, బహుళజాతి కంపెనీలకు ఛత్తీస్‌గఢ్, ఒడిషా, మహారాష్ట్ర తదితర ఆదివాసీ ప్రాంతాలలోని లక్షల కోట్ల ఖనిజ నిక్షేపాలను అప్పగించడానికి చేసుకున్న వందలాది ఒప్పందాలకు వ్యతిరేకంగా, శాంతియుత మార్గాలలో ఆదివాసీ ప్రజానీకం తమ జీవించే హక్కు కోసం జల్, జంగల్, జమీన్ ల పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్నారని, సంస్థలను నిషేధించి, నాయకత్వాలను ఊపా లాంటి అక్రమ కేసులలో జైళ్లకు పంపినా దజన్ల సంఖ్యల్లో వేలాది మందితో నిరసన శిబిరాలను కొన్నేళ్లుగా కొనసాగిస్తున్నారని, వాటిని అణచివేసే ఉద్దేశంతోనే మావోయిస్ట్ పార్టీని ఆ ప్రాంతంలోని అభివృద్ధికి ఆటంకంగా పేర్కొంటూ, ఆపరేషన్ కగార్‌ను అత్యంత దుర్మార్గంగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ, ప్రజాస్వామిక, నైతిక విలువలను కాలరాస్తూ ఆదివాసీ ప్రాంతాలలో కొనసాగిస్తున్న దమనకాండను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోకల రమేష్, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరు వైకుంఠం, మార్త రాములు, కలవల రాయమల్లు, సురేష్, సునీత, మల్లేష్, రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## గీతాంజలి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని గాంధీ నగర్‌లోని గీతాంజలి హైస్కూల్ 2000-2001లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సాయిలీలా బంకెట్ హాల్‌లో జరిగింది. 25 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి హెడ్ మాస్టర్ కంది రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మునీర్ మరణం సింగరేణి కార్మిక వర్గానికి తీరని లోటు

గోదావరిఖని, ప్రభాతవార్త:



మునీర్ ఆకస్మిక మరణం సింగరేణి కార్మిక వర్గానికి తీరని లోటని ఇంటరనేషనల్ దళిత జర్నలిస్ట్ నెటవర్క్ (ఐడిజెఎన్) చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మంద జనార్ధన్, కో కన్వీనర్ ఎర్ర సంజీవ్‌లు పేర్కొన్నారు. మునీర్ తండ్రి కార్మికునిగా పని చేయడంతో మొదట అటువైపు అడుగులు వేశారని, అలా కార్మికుని కొడుకుగా, కార్మికుడిగా పని చేస్తూనే కార్మిక సమస్యలపై విప్లవ కార్యకర్తగా పని చేశారని, మరోవైపు ప్రజా సమస్యలను వెలికి తీస్తూ, కార్మిక సమస్యపై స్పందిస్తూ జర్నలిస్టుగా కొనసాగారని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుడిగా అన్ని బాధ్యతలను ప్రేమతో, సమర్థవంతంగా నిర్వహించిన గొప్ప నాయకుడని, అటువంటి నాయకుడు, మిత్రుణ్ణి కోల్పోవడం భవిష్యత్ సమాజానికి ఎనలేని నష్టమని, ముఖ్యంగా సింగరేణి కార్మిక వర్గానికి తీరని లోటని, ఐడిజెఎన్ రాష్ట్ర కమిటీ తరుపున మునీర్ కుటుంబానికి సంతాపం తెలిపారు.

## వృద్ధాశ్రమంను సందర్శించిన ఆర్‌ఎఫ్‌సిఎల్ సిజిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త:



వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంను ఆర్‌ఎఫ్‌సిఎల్ సిజిఎం ఉదయ్ కుమార్ రాజహంస, డిజిఎం మెకానికల్ రమేష్ ఠాకూర్, హెచ్ఆర్ డిజిఎం సోమనాథ్‌లతో కలిసి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆశ్రమ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జీవిత చరమ కాలంలో వృద్ధులకు మంచి ఆవాసము దొరికిందని, అందరూ కలిసి మెలిసి ప్రేమతో ఆప్యాయతతో ఉండాలని సూచించారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు సిజిఎం రాజహంసను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిటి.స్వామి, జి.సత్తయ్య, జాకా సత్యనారాయణ, శ్రీనివాస రావు తదితరులున్నారు.

## పహల్గామ్ హత్యలపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



పహల్గామ్ హత్యలపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో కాశ్మీర్ లోయలో ఉగ్ర దాడి జరిగిందని, దాడి చేసిన వారిని ఇప్పటికి వరకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి పట్టుకోలేదని, ఆపరేషన్ సింధూర్‌లో యుద్ధం అర్ధాంతరంగా ముగింపును అమెరికా అధ్యక్షుడు ట్రంపు ప్రకటించడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అమెరికా సామ్రాజ్యవాద అధినేతకు అధికారం ఎవరిచ్చారని ఆయన నిలదీశారు. ప్రపంచంలో అతి పెద్ద దేశమైన మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత పార్లమెంటులో కానీ, దేశంలోని విపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేసి కానీ, చర్చించకుండా నేరుగా యుద్ధ విరమణ ప్రకటన ట్రంపు చేయడం, నరేంద్ర మోడీ మౌనవ్రతం పాటించడం పరిశీలిస్తే, నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు లొంగిపోయి మోకరిల్లినట్లుగా ఉందని ఆయన అన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత ప్రజల దేశభక్తికి పరీక్ష పెట్టిన, నరేంద్ర మోడీ సర్కార్ అనుసరిస్తున్న విధానంపై అనేక అనుమానాలు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు. పాకిస్తాన్ సరిహద్దుకు 180 కిలోమీటర్ల దూరంలో ఉన్న పహల్గాం యాత్రికులపై టెర్రరిస్టులు అతికిరాతంగా దాడి చేసి హత్య చేసి, మాయం కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని ఆయన అన్నారు. పటిష్టమైన నిఘా విభాగం, సైన్యం కలిగి యున్న ఎందుకు ఇలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. దేశంలో ప్రజలు శాంతిగా ఉండాలంటే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించబడాలని, నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి, ప్రజల నిరసనను భరించలేక పోతుందని, వారి పక్షాన గొంతెత్తి న వారిని రకరకాల ముద్ర వేసి హత్య చేస్తుందని ఆయన అన్నారు. పహల్గామ్ హత్యలపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని, ఆపరేషన్ సింధూర్‌లో దాగి ఉన్న నిజాలతో అన్ని కోణాలను బహిర్గతం చేయాలని, అదేవిధంగా మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు తదితరుల హత్యలపై సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో నాయకులు ఈ.నరేష్, ఎ.వెంకన్న, చిలుక శంకర్, ఈ.రామకృష్ణ, ఐ.రాజేశం, తదితరులున్నారు.

## విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంచడమే లక్ష్యం

సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య
ముగిసిన ఉచిత వేసవి క్రీడా శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంచడమే లక్ష్యం గా ఉచిత వేసవి క్రీడా శిబిరం నిర్వహించడం జరిగిందని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆర్జీ 2 ఏరియా వారి ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల, పరిసర ప్రాంతాల్లో నివసించే పిల్లలకు వాలీబాల్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్‌లో 25 రోజుల పాటు నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిబిరం ముగింపు కార్యక్రమం స్థానిక సిఈఆర్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య హాజరై సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న పిల్లలకు ఏకరూప దుస్తులను అందించారు. ఈ క్యాంపు ద్వారా క్రీడల పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంచడమే కాకుండా, శారీరక దృఢత్వం, సహనశీలత, టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలను కూడా అభివృద్ధి చేసేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. అనంతరం శిక్షణ ఇచ్చిన కోచ్‌లకు జిఎం చేతుల మీదుగా గౌరవ వేతనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం సివిల్ ధనుంజయ, అధికారుల సంఘం ప్రతినిధి జనార్ధన్, డివైపిఎం వంశీధర్, ఓసిపి 3 సంక్షేమాధికారి అజీజ్, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ పోశం, జనరల్ క్యాప్టన్ సంతోష్,నాయకులు శ్యాంసన్, సాంబశివరావ్, రవీందర్ తదితరులున్నారు.

## జిఎం కార్పోరేట్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్పొరేట్ సివిల్ జిఎంగా సేవలందించి ఈ నెల చివరిలో పదవీ విరమణ పొందనున్న తిరుకోటి సూర్య నారాయణను ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం డి.లలిత్ కుమార్, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి వారి సేవలను కొనియాడారు. వారి శేష జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జిఎం గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఇతర అధికారులు వెంకటేశ్వర్ రావు, ఆంజనేయులు, సాయి ప్రసాద్, కర్ర, నాగేశ్వర్ రావు, వర ప్రసాద్, ధనలక్ష్మి బాయి, వీరా రెడ్డి తదితరులున్నారు.

# నరేంద్ర విద్యాలయం లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గంగాధర, ప్రభాతవార్త:

గంగాధర మండలం లక్ష్మి దేవిపల్లి నరేంద్ర విద్యాలయం లో 2012- 2013 పదవ తరగతి విద్యార్థులు.పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సంద ర్భంగాపూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు సాధించినందుకు గర్వంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఇంకా మంచి స్థాయిలో ఉండి పేరు ప్రాఖ్యాతులు తీసుకురావాలి ఆకాంక్షంచారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సా హం గా గడిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.



## నేడు మల్యాలలో రాజీవ్ యువ వికాస ఇంటర్వ్యూలు

మల్యాల, ప్రభాతవార్త:

రాజీవ్ యువ వికాసపథకం ద్వారా బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందుటకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 26 సోమవారం రోజు మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మల్యాల ఎంపీడీవో స్వాతి తెలిపారు, అభ్యర్థులు ఇదివరకు పూర్తిస్థాయిలో తమ ధ్రువీకరణ పత్రాలను సమర్పించని వారు, పూర్తిస్థాయిలో అందజేయని వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న ఫారం, ఆధార్ ,రేషన్ కార్డు, కులం, ఆదాయం, పాన్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్ వంటి ధ్రువీకరణ పత్రాలను అందజేయాలన్నారు.

## అందుబాటులో జీలుగ విత్తనాలు

చొప్పదండి, ప్రభాతవార్త:

రైతులకు అందుబాటులో జీలుగా విత్తనాలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ తెలిపారు చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక సహకార సంఘంలో జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు 30 కిలోల బస్తా కు 2317 .50 పైసలు ధర ఉంటుందని రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాస్బుక్ జిరాక్స్ ప్రజలను అందజేసి జీలుగా విత్తనాలను పొందవచ్చని తెలిపారు 30 కిలోల బస్తా ఒక హెక్టార్పొలంలో వాడుకోవచ్చని సూచించారు ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు.

## మునీర్ మరణం కోల్ బెల్ట్ ప్రాంత ప్రజలకు, కార్మిక వర్గానికి తీరని లోటు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమ కారుడు మునీర్ మరణం కోల్ బెల్ట్ ప్రాంత ప్రజలకు, కార్మిక వర్గానికి తీరని లోటని సిపిఐ, ఏఐటియుసి నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, కే.స్వామి, ఆరెల్లి పోషం, గౌతం గోవర్ధన్, గోసిక మోహన్, కె.కనకరాజ్, ఏఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్లు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. వామ పక్ష భావజాలం కల్గిన మునీర్ కోల్ బెల్ట్ ప్రాంత ప్రజల, కార్మికుల సమస్యలపై, దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల పై నిరంతరం విశ్లేషణ చేస్తూ వివిధ పత్రికల్లో వ్యాసాలు రాస్తూ మెప్పు పొందారని తెలిపారు. సింగరేణి ఉద్యోగుల సమస్యలపై ఎన్నో సార్లు తన కలం ద్వారా వెలుగులోకి తెచ్చినపాత్రికేయుడని వారు కొనియాడారు. మునీర్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ఒమేగా హాస్పిటల్లో శనివారం రాత్రి మరణించడం సింగరేణి ప్రాంత వాసులకు తీరని లోటని వారు తెలిపారు. మునీర్ కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని కాకతీయ నగర్లో నివాసముండే నిరుపేద కుటుంబానికి చెందిన పాషాకు భరోసా స్వ చ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పాషా భార్య గత 12 సంవత్సరాలుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు నసీమా తమ సంస్థ ద్వారా గోదావరిఖనికి చెందిన లతారామ్మోహన్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా రూ.5వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ ముస్తఫా, కాంగ్రెస్ నాయకులు గట్ల రమేష్, సామాజిక స్వచ్ఛంద సేవకులు బొల్లం మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎండి.మునీర్ మరణం కార్మిక వర్గానికి తీరని లోటు

టియుసిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమ జర్నలిస్టు, సకల జనుల సమ్మె సింగరేణి కన్వీనర్, సీనియర్ పాత్రికేయుడు ఎండి.మునీర్ మరణం కార్మిక వర్గానికి తీరని లోటని టియుసిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ గచ్చిబౌలిలోని ఒమేగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన చివరి వరకు పోరాడి తుది శ్వాస విడిచారని తెలిపారు.




సింగరేణిలో ఉద్యోగిగా చేరిన ఆయనను జర్నలిస్టుగా పని చేసేందుకు అప్పటి సింగరేణి యాజమాన్యం అభ్యంతరం చెప్పడంతో వెనకాముందు ఆలోచించకుండా తన ఉద్యోగానికి రాజీనామా చేశాడని, అప్పటి నుంచి చివరి వరకు పూర్తి కాలం జర్నలిస్టుగా కొనసాగడానికి నిర్ణయించుకున్నారని, అనేక ఉద్యమాలకు మునీర్ వెన్నుదన్నుగా నిలిచారని, తన కలంతో అణగారిన, సింగరేణి ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించేవారని తెలిపారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సందర్భంలో 70వేల మంది సింగరేణి కార్మికులు పాల్గొన్న సకల జనుల సమ్మెకు మునీర్ వారిని సమాయత్తం చేశారని, ముందుండి సమ్మెను నడిపించారని అన్నారు. సింగరేణి సకల జనుల సమ్మె కన్వీనర్గా వ్యవహరించారని, అలాగే సింగరేణిలో విప్లవ సంఘాలతో కలిసి చేసిన పోరాటాలకు ప్రభుత్వాలు ఆయనపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించాయని, ఈ క్రమంలో కొంతకాలం మునీర్ క్జెలు జీవితం గడిపారని, ఈ నేపథ్యంలో ఆయన లేరనే వార్తతో సింగరేణి ప్రాంతం శోక సంద్రంలో మునిగిపోయిందని అన్నారు. మునీర్ తన ఊపిరి కోల్పోయే నాలుగైదు రోజుల ముందు వరకూ అనునిత్యం ప్రజా సమస్యలపై, జాతీయ అంతర్జాతీయ పరిణామాలపై, సింగరేణి కార్మికుల ఇబ్బందులపై జనం సాక్షి కాలమిస్టుగా, ప్రత్యేక ప్రతినిధిగా పని చేశారని, దేశంలో ఏ మారుమూలన ప్రజలకు అన్యాయాలు జరిగినా తన కలంతో ప్రభుత్వాల తీరును నిలదీశారని, సింగరేణి ప్రాంతంలో దిక్కుమొక్కు లేని జనం మునీర్ మృతితో ఓ పెద్ద దిక్కును కోల్పోయిందని, ఎండి.మునీర్ మరణం పట్ల సిపిఐఎంఎల్ ప్రజా పంథా, టియుసిఐ తరుపున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

## మునీర్ మరణం తెలంగాణకు తీరని లోటు

సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి మాజీ ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమ సమయంలో సకలజనుల సమ్మెలో సింగరేణి విభాగానికి కన్వీనర్గా, పలు సమాజ హిత ఉద్యమాలలో కీలక భూమిక పోషించిన మునీర్ మరణం పాత్రి కేయ రంగానికే గాక తెలంగాణ సమాజానికి తీరని లోటని సింగరేణి సిఅండ్ఎండి ఎన్. బలరాం పేర్కొన్నారు. మునీర్ పాత్రికేయుడిగా పనిచేస్తూ, కార్మిక పక్షపాతిగా అనేక సింగరేణి కార్మిక సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారని, చివరి వరకు పాత్రికేయులుగానే కొనసాగుతూ అనేక సామాజిక అంశాలను విశ్లేషిస్తూ ప్రజాసేవ చేశారన్నారు. ఆయన అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# చొప్పదండి వార్త




## కొండగట్టులో దీక్ష స్వాముల ముడుపుల ఆదాయం లెక్కింపు

మల్యాల, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 20 నుండి 22 వరకు జరిగిన పెద్ద హనుమాన్ జయంతి ఉత్స వాల సందర్భంగా దీక్షలు స్వీకరించిన భక్తులు సమర్పించిన ముడుపుల ఆదాయంను ఆదివారం ఆలయ ఈవో శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో అధికారులు లెక్కించారు, ఈ సందర్భంగా రూ, 85 వేల 94 ఆదాయం సమ కూరినట్లు తెలిపారు, కార్యక్రమంలో జగిత్యాల డివిజన్ ఎండోమెంట్ పరిశీలకులు రాజమోళి ఆలయ సూపర్డెంట్లు చంద్రశేఖర్, హరిహరనాథ్ తో పాటు ఏఎస్ఐ ,హోంగార్డులు, శ్రీవల్లి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## సీతారాముల ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు

చొప్పదండి, ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలోని సీతా రాముల ఆలయంలో ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ మేరకు సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించి 41 రోజు అయినందున రంగాచారి దంపతులు ఆలయ అర్చకులు కూర్మాచలం రత్నాకర్ కరుణ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా 108 కళాశాలతో అభిషేకాలను నిర్వహించి ఆవణ హోమం నిర్వహించారు మండల పూజ కార్యక్రమాలను భక్తులకు కన్నుల విందు గగ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీతారాముల ఆలయ కమిటీ అధ్యక్షులు ముష్కె వెంకటరెడ్డి సభ్యులు ఎం రాజేందర్ బాపురెడ్డి విజయ్ భూమయ్య భూపతి రెడ్డి గోలి శ్రీనివాస్ రెడ్డి రాజశేఖర్ గౌడ్, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇందిరమ్మ ఇండ్ల ఉత్తర్వుల పంపిణీ

చొప్పదండి ,ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంతోపాటు మండలంలోని ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి ఉత్తర్వులను పంపిణీ చేస్తున్నట్లు పురపాలక సంఘం కమిషనర్ నాగరాజు ఎంపీడీవో వేణుగోపాలరావు లో తెలిపారు చొప్పదండి పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులకు అందజేస్తారని తెలిపారు కళ్యాణ లక్ష్మి చెక్కులను కూడా లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని మండల తహసిల్దార్ నవీన్ కుమార్ తెలిపారు లబ్ధిదారులు సకాలంలో హాజరై సంక్షేమ పథకాల ఉత్తర్వులను చెక్కులను పొందాలని సూచించారు ఈ కార్యక్రమానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అవకతవకలు

## ఆరోపించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

రుద్రంగి ప్రభాతవార్త:

శనివారం రోజున జరిగిన 243 ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు లబ్ధిదారులకు పంపిణీ అవకతవకలపై ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం మాట్లాడుతూ. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందడం లేదని కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు వస్తున్నాయని రుద్రంగి బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రుద్రంగి అభివృద్ధి జరగలేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రోడ్డు వెడల్పు పనులు, సిసిరోడ్లు, డ్రైనేజీ లు, సెంట్రల్ లైటింగ్, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, రైతు వేదిక, కస్తూర్బాగాంధీ పాఠశాల, బండ మీద బడి, హెల్త్ సబ్ సెంటర్లు, దసరా నాయక్ తండా రోడ్డు ఇలా చెప్పుకుంటుపోతే బిఆర్ఎస్ పార్టీ హయాంలో రుద్రంగి ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎం లేదని అన్నారు. స్థలం లేక డబుల్ బెడ్రూమ్‌లు నిర్మించలేక పోయామని అన్నారు. మీరు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. వర్షానికి తడిసిన ధాన్యన్నీ కొనాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, గంగం



మహేష్, మంచే రాజేశం, చెప్యాల గణేష్, తలారి నర్సయ్య, దయ్యాల పెద్దులు, నారాయణ, కోడి గంటి శ్యామ్, ఉప్పులూటీ గణేష్, సింగరపు గంగారెడ్డి, గొళ్ళెం నర్సింగ్, సింగరపు, గంగరాజం, నగులపెల్లి రవి, అల్లూరి గంగారెడ్డి, గసికంటి కొండయ్య, ఆకుల గంగాధర్, కదాసు లక్ష్మణ్, ఆకుల గంగాధర్, ఉరడి రవి, ద్యావల సత్తయ్య, పల్లి మల్లయ్య, జోగినపల్లి గంగారాం, దయ్యాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న అపూర్వ సమ్మేళనం

### సనుగుల జిల్లా పరిషత్ పాఠశాలలో కలిసిన పూర్వ విద్యార్థులు

చందుర్తి మే 25 ప్రభాతవార్త:



వారంతా 20ఏండ్ల క్రితం కలిసి చదువుకున్నారు. ప్రస్తుతం వ్యాపారం, వృత్తి, ఉద్యోగ, కుటుంబ బాధ్యతలు తదితర కారణాల వల్ల ఎక్కడెక్కడో స్థిర పడ్డారు. అయినప్పటికీ మళ్ళీ అందరం ఒక్క దగ్గర కలసి ఆనాటి మధుర జ్ఞాపకాలను, అపూర్వ ఘట్టాలను గుర్తు చేసుకోవాలనుకొన్నారు. అనుకున్నట్లే ఆదివారం అందరూ ఒక్కచోటికీ చేరారు. ఆనాటి మధుర స్మృతులను, తరగతి గదుల్లో చేసిన అల్లర్లను, గురువులు నేర్పిన విద్యను, వారి త్యాగాలను గుర్తు చేసుకుని ఓ వైపు సంతోషాన్ని మరోవైపు భావోద్వే గాలను వ్యక్తం చేస్తూ మళ్ళీ ఒక్కసారిగా వెనకటి రోజుల్లోకి వెళ్ళారు. ఈ అపూర్వ ఆవిష్క రణకు వేదికగా నిలిచింది చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.... వివరాల్లోకి వెళ్తే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2004-2005 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ, బ్యాచ్ విద్యార్థులందరూ ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం పేరిట కార్యక్రమం ఏర్పాటు చేసుకుని 20ఏండ్ల తర్వాత అందరూ ఒక్క దగ్గరికి చేరి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. అప్పటి పరిస్థితులను నెమరు వేసుకుంటూ ప్రస్తుత పరిస్థితులను పోల్చుకుంటూ ఉల్లాసంగా గడిపారు. అనంతరం ఆనాడు విద్య బుద్ధులు నేర్పి ఈనాడు ఇంతటి ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు కృషిచేసిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి, వారికి ప్రత్యేక మెమెంటో ల ను బహుమానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపా ధ్యాయులు తుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రాజేందర్, రామకృష్ణ , రవీందర్, నాగభూషణం, లక్ష్మణ్ తో పాటు పూర్వ విద్యార్థులు మాదాసు వేణు, నరేష్, తిరుపతి, శ్రీధర్ తోపాటు పెద్ద ఎత్తున పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సామర్థ్యాలను పెంచడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలి

### - మండల విద్యాధికారి మురళీ నాయక్

కొనరావుపేట, ప్రభాతవార్త.



విద్యార్థుల సామర్థ్యాలను పెంచడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి మురళీ నాయక్ అన్నారు. గత 5 రోజులుగా కొనరావుపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్‌పై జరిగిన శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ మండల విద్యాధికారి మురళీ నాయక్ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలు పాఠశాలలో అమలు చేస్తూ విద్యార్థుల సామర్థ్యాలు పెంచడంలో కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ సబ్జెక్ట్‌ల ఆర్‌పిలు జంగిటి రాజు, శ్రీధర్, తిరుపతి, గోషికొండ శ్రీనివాస్, బాలకిషన్, గాలిపల్లి సంతోష్, రేండ్ల అనిల్ బాబు, మహేష్ తదితరులున్నారు.

# రెక్కల కష్టం నేల పాలు

### - మొలకెత్తుతున్న ధాన్యం

### - ఆందోళనలో అన్నదాత

కొనరావుపేట, ప్రభాతవార్త:





అన్నదాత ఆరుగాలం చేసిన రెక్కల కష్టం నేల పాలవుతుంది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం, బస్తాల్లో నింపిన ధాన్యం సైతం మొలకెత్తుతుంది. కొనరావుపేట మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో గత రెండు నెలలుగా ధాన్యం పోస్తే ఇప్పటి వరకు కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలకు ధాన్యం మొలకెత్తి తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవాపోతున్నారు. కొనుగోళ్లలో జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చిన పంటను కొనుగోలు కోసం కేంద్రాలకు తరలించి నిండా మునిగే పరిస్థితులు నెలకొన్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అయినా కూడా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని మండల కేంద్రంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు., ఇప్పటికైనా స్పందించి కొనుగోళ్లను శరవేగంగా చేపట్టాలని కోరారు.




# మాన్‌కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన వేములవాడ బిజెపి నేతలు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



ఆదివారం 122వ మన్‌కిబాత్ ప్రోగ్రాంలో పాల్గొని మోడీ ప్రసంగం వింటున్న వేములవాడ బిజెపి నేతలు ఈ కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం మొత్తం ఏకమై యువత కూడా పెద్ద ఎత్తున పాల్గొని తిరంగా యాత్రలు నిర్వహించడం శుభసూచకంగా మాట్లాడుతూ స్వయం శాఖ సంఘాలు మరియు చేతివృత్తులను ప్రోత్సహించడం గురించి అలాగే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేస్తూ వ్యవసాయ వినియోగంలో డ్రోన్లను ఉపయోగించడం సమర్థిస్తూ సంగారెడ్డి మహిళలు వ్యవసాయంలో డ్రోన్లను వినియోగించడం కొనియాడారు అలాగే యోగా దినోత్సవం భారత ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునియ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంటి మహేష్ రేగుల శ్రీకాంత్ అన్నం నరసయ్య బిజెపి సీనియర్ నాయకులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఆనాటి ఉపాధ్యాయుల మధ్య జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాఠశాలలో చదువుకున్న నాటి మధుర స్మృతులను మిత్రులు, ఉపాధ్యాయులతో పంచుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ మేము మీకు అందించిన చదువు జ్ఞానం మీకు చాలా ఉపయోగపడ్డాయని అప్పటి విద్యార్థులు ప్రస్తుతం మంచి ఉన్నతస్థాయిలో ఉన్నారు. మిమ్మల్ని 20 సంవత్సరల తరువాత మళ్ళీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమ వేదికలో కలుసుకోవడం చాలా సంతోషకారమని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఆటలు, బహుమతుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం కామన్ విద్య విధానాన్ని చేపట్టి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల పై దృష్టి సారించాలి.....

### ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు

ప్రభాత వార్త ఎల్కతుర్తి...

మండల కేంద్రంలో విలెకర్ల సమావేశంలో దళిత నాయకులు బ్నొకురి.రాజు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందుగా వాటిపై దృష్టి సారించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకుడు బొంకూరి రాజు అన్నారు మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతములో ప్రభుత్వ పాఠశాలలు శిథిలా వ్యవస్థలో ఉన్నాయని వర్షాకాలం వస్తే పై కప్పునుండ్డి వర్షం నీరు రావడం పత్రికల్లో టీవీ చానల్లో రావడం గమనిస్తూనే ఉన్నాం వాటితో పాటు తరగతి గదుల్లోకి నీళ్ళు రావడం పురాతనమైన ప్యా న్లు బ్లాక్ బోర్డు విరిగిన తలుపులు విరిగి పోయి ప్రభుత్వ పాఠశాలల్లో .కళాశాలల్లో ఇలాంటి ఉండడం గమనార్హం పెద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక పెద విద్యార్థులు చదవలేక కార్పో రేటు కళాశాలల్లో డబ్బులు కట్టలేక మధ్యలోనే ఆపేసి



నిరుద్యోగులుగా మిగిలి పోతున్నారని బ్నొకురి రాజు మీడియా ద్వార వివరించారు విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం ప్రభుత్వం తక్షణమే పాఠశాలను కళాశాలల భవనాలను పునరుద్ధరణ చేసి మౌలిక వసతుల కల్పనలో దృష్టి సారించాలని రాజు మీడియాధ్వార ప్రభుత్వానికి వివరించారు. టీస్ డబ్లు ఆర్ ఎస్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ. (టీస్ డబ్లు ఆర్ ఎస్) లో ఉండే విద్యార్థులు జూన్ మాసంలో నూతన విద్యావిధానం మొదలవుతున్న క్రమములో విద్యుత్ సప్లే కిటికీలు డొర్లు వాష్ రూమ్స్ మొదలైనవి ముందు జాగ్రత్తగా ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్స్ పాల్ లు ముందుగా పెండింగ్ పనులపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా అన్నారు......

## కాజీపేట ఏసీపీ ప్నీగిలి ప్రశాంత్ రెడ్డి నీ మర్యాపూర్వకంగా కలిసిన టీ ఆర్ ఆర్ ఎస్ నేతలు.....

ప్రభాత వార్త ఎల్కతుర్తి




మండలంలోని తెలంగాణ రైతు రక్షణ సమితినాయకులు ఆదివారం రోజున కాజీపేట ఎ సి పి పింగిలి ప్రశాంత్ రెడ్డి ని ఆదివారం టీఆర్ఆర్ఎస్(తెలంగాణ రైతు రక్షణ సమితి) జిల్లా నాయకులు హింగే భాస్కర్ ఆధ్వర్యములో తన ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి .. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంత్ రెడ్డి మంచి విజ్ఞానవంతుడు ధైర్య శీలీ.సౌమ్యుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు కమలాపూర్ మండల అధ్యక్షులు నూనె రమేష్ నాయకులు సుకినె సుధాకర్ రావు, అంబీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్ట్ ఫుడ్ తో పరేషాన్

( పరకాల ప్రభాత వార్త)

పరకాల పట్టణంలో పలు హోటళ్లలో కుళ్లిన మాంసం.. చెడి పోయిన కోడి గుడ్లు.. పాడైన కూరగాయలతో వంటకం.. ఇది పట్టణంలోని కొన్ని హోటళ్లలో పనితీరు.. ఆకలితో హోటళ్లలో భోజనం చేసేందుకు వెళ్లిన వారు.. పాడైన ఆహారాన్ని తింటూ రోగాల పాలవుతున్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో పల్లెలు, పట్టణాల్లో సీజనల్ వ్యాధుల భయం కనిపిస్తోంది. ఈ సమయంలో కల్తీ ఆహారం తీసుకున్నా.. నాణ్యతా ప్రామాణాలు పాటించని చిరుతిండ్లు తిన్నా రోగాల భారిన పడక తప్పదు. నాసిరకం, కల్తీ పదార్థాలు, సరుకులతో వంటలు చేస్తున్నారు. దీంతో అనేక మంది ప్రజలు అనారోగ్య పాలై ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇంత జరుగుతున్న పట్టించుకోవాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్ లాంటి అధికారులు పత్తకు లేకుండా పోయారు. దీంతో హోటళ్ల యజమానులు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైందని ప్రజలు ఆరోపిస్తున్నారు.అయితే ఫుడ్ ఆఫీసర్ల విభాగం, ఆరోగ్య విభాగం అధికారులు కొంత మంది మామూళ్ల మత్తు వీడటం లేదు. హోటళ్ల తీరుపై ఫిర్యాధులు అందుకున్నా తనిఖీలు మాత్రం చేయడం లేదు. దీంతో పరిస్థితి అదుపుతప్పిందని అనేక మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొన్ని సంస్థలను యాప్ ల ఆధారంగా ఇళ్లకు ఆహారాన్ని చేరవేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. హోటళ్లు, దాబాలు ప్రమాణాలకు అణుగుణంగా ఆహారాన్ని వండి విక్రహిస్తున్నాయి. కానీ అనేక మంది కనీస ప్రామాణాలు పాటించడం లేదు. చాలా మంది యాజమానులు ఒక్కసారే మటన్, చికెన్ పట్టుకు వచ్చి ప్రిజ్ లో పెడుతున్నారు. దానిని పది రోజులకు పైగానే ఉంచడం.. ఫ్రిజ్ లు కూడ సరింగా పనిచేయక పోవడంతో చికెన్, మటన్ కు బూజు వచ్చి కుళ్లి పోతోంది. వచ్చిన బూజును తొలగించి పాడైన మాంసాన్ని మసాలతో వేడివేడిగా వండి విక్రహిస్తున్నారు. ఇంకొందరు తక్కువ ధరకు వస్తున్నాయన్న ఉద్దేశంతో కుళ్లిన కోడి గుడ్లను తెచ్చి వండి హోటల్ కు వచ్చిన వారికి సరఫరా చేస్తున్నారు. ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు పేర్కొంటున్నారు.తినే ముక్క భద్రమేనా...మనం తింటున్న మాంసం ఎంత భద్రం. ఇది హోటళ్లో భోజనం చేస్తున్న వాళ్ళ సవా లక్ష ప్రజల ప్రశ్న. హోటళ్లలో బోజనం చేసే భోజన ప్రియులు ఆందోళన చెందుతున్నారు. దళారులు కక్కుర్తి పడి రోగాలు వచ్చిన జీవాలను తెచ్చినా.. కల్తీ మాంసం అమ్ముతున్నారు. అమ్మినా ఇక్కడ పర్యవేక్షి ంచాల్సిన వ్యవస్థ సక్రమంగా పనిచేయక పోవడంతో ఇక్కడి ప్రజలను ఆందోళనకు చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంతే కాకుండా ప్రజల విలువైన ప్రాణాలు కాపాడేందుకు ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.అడుగు పెడితే ఒట్టు... ఆహార తనిఖీ అధికారులు ఫుడ్ ఇన్స్పెక్టర్లు అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు ఎందరో వినియోగదారులు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా అధికారలు పట్టించుకున్న పాపాన పోవడంలేదని పలువురు ఆరోణలు చేస్తున్నారు. అయితే కొన్ని హోటళ్ళ యజమానులు నెల వారి మామూళ్లను ఇస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

## కేటీఆర్ వి అహంకారపూరిత వ్యాఖ్యలు!!

### అధికారం లేదనే అక్కసుతోనే..!!

### నోటికొచ్చినట్టు మాట్లాడితే ఊరుకోం..!!

### బీఆర్ఎస్ చేసిన విధ్వాంసాన్ని..

### గాడిలో పెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..!!

### ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్

పరకాల మే 25 (ప్రభాత వార్త)



బీఆర్ఎస్ పార్టీలో లుకలుకలు మొదలయ్యాయని, తాజాగా ఎమ్మెల్సీ కవిత లేఖతోనే బండారం మొత్తం బయటపడిందని, కవిత లేఖ బహిరంగం కావడం జీర్ణించుకోలేక కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అహంకార పూరిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని, ఖబద్ధార్ కేటీఆర్ అంటూ... నీ భాషను మార్చుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.బీఆర్ఎస్ 10 సంవత్సరాల ఫామ్ హౌస్ పాలనను ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ ప్రజాపాలనకు అధికారాన్ని కట్టబెట్టారని, నష్టాన్నీపూడ్చుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను గాడిలో పెట్టడం ఇష్టంలేక కేటీఆర్ నోటి దురుసు మాటలు చేయడం తగదన్నారు. కవిత చేసిన వ్యాఖ్యలను పక్కన పెట్టేందుకే కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై అసంబద్ధ మాటలు మాట్లాడు తున్నాడని, మీ పార్టీని చక్కబెట్టలేక ఇతరులపై బురదచల్లడం మాను కోవాలని పేర్కొన్నారు. కేటీఆర్ కు దమ్ముంటే కవిత చేసిన ఆరోపణలపై స్పందించాలని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.

# తిరంగా.. దేశభక్తి ఉప్పొంగంగా..!!!

### పరకాల లో ర్యాలీ విజయవంతం!!

### కదం తొక్కిన నేతలు, సంఘాలు, యువకులు

పరకాల మే 25 (ప్రభాత వార్త)

పాకిస్తాన్ పై భారత సైనిక దళాలు ఆపరేషన్ సిందూరు ద్వారా సాధించిన నేపథ్యంలో పరకాల లో నిర్వహించిన తిరంగా యాత్రలో అడుగడుగునా దేశభక్తి ఉప్పొంగింది. అదివారం తిరంగా అభియాన్ కమిటి, పలు సంఘాలు, పలు పార్టీల ఆధ్వర్యంలో తిరంగా యాత్ర ర్యాలీ విజయవంతం అయ్యింది. పట్టణంలోని పోచమ్మ దేవాలయం నుంచి ర్యాలీ ప్రారంభమయ్యింది. ఈ ర్యాలీలో జాతీయ జెండాను ప్రదర్శిస్తూ ఆయా పార్టీల నేతలు నాయకులు, యువకులు కదం తొక్కారు. మనం సైతం దేశం కోసం అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. పట్టణంలో ర్యాలీ దేశభక్తి ఉప్పొంగేలా సాగింది. అనంతరం పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద జాతీయ జెండాను ప్రదర్శిస్తూ మానవ హారం చేపట్టారు. ర్యాలీలో వందే మాతరం, జాతీయ గీతాలను ఆలాపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై హర్షం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ తో పోరాడిన భారత సైనికులకు మద్దతు తెలిపారు. భారత సైనిక దళాలకు మనోధైర్యం నింపడం మనందరి బాధ్యత అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తో మన సైనికులు తమ శక్తి ఏపాటితోరుచిచూపించారని, మరోసారి భారత దేశంపై ఎవరైనా కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిన విధంగా దేశ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో నారి శక్తి మనులు వంగర సుమలత, జగతి, దార్న మీనాక్షి , పల్నాటి చలిశ్మప్రీతి ,పల్నాటి హిమాలయ,సంగీత, గండ్ర శ్రీనివాస్,పల్నాటి సతీష్,రమేష్, నాగరాజు, రఘు,డాక్టర్ కాళిప్రసాద్,డాక్టర్ రాజేశ్వరప్రసాద్,డాక్టర్ సంతోష్, డాక్టర్ రజినీకాంత్, జంగేటిసారంగపాణి,సతీష్,శ్రీకాంత్,రమేష్,వీరస్వామి, జయంత్ లాల్, సునీల్,గోపినాధ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్నేహితుల ఆత్మీయ సమ్మేళనం

పినపాక, ప్రభాతవార్త:

గురువులను సత్కరించిన నాటివిద్యార్థులు.ప్రపంచంలో ప్రతి మనిషికి స్నేహం ఏదో ఒక సందర్భంలో ఉపయోగపడుతుందని పురాణాల నుంచి నేటి వరకు చెప్పకనే చెబుతున్న అనుభవంతో కూడిన నిజం.స్నేహంగా ఉండి తర్వాత విడిపోయి మళ్లీ కలుసుకోవడంలో ఉన్న సంతోషం వెలకట్టలేనిదని పూర్వ విద్యార్థుల ముక్తకంఠంతో తెలిపారు.మండల పరిధిలోని జానంపేట ప్రభుత్వ పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు తాము చదువుకొని వివిధ రంగాల్లో స్థిరపడి 25 వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో 25 సంవత్సరాలు తర్వాత స్నేహితులందరిని కలుసుకొని ఆనాడు స్మృతులను గుర్తుచేసుకొని నాటి గురువులను ఘనంగా సత్కరిస్తూ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.

# ఆత్మకూర్, దమ్మన్నపేట లో ఎడ్లబండ్ల పోటీలు,నల్ల పోచమ్మకు బోనాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ ,దమ్మపేట శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం నల్ల పోచమ్మ జాతర ఎడ్లబండ్ల పోటీలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.గ్రామ దేవత నల్లపోచమ్మకు డప్పు చప్పుళ్ళ తో ప్రతీ ఇంటి నుంచి బెల్లం తో బోనం తయారు చేసుకొని మహిళలు ఆలయానికి తరలివెళ్లారు.ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు గొర్రెలను బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.యువతీయువకుల కేరింతలు మధ్య బోనాలు, ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతోఉండేలా చూడాలని మొక్కు కున్నారు. అనంతరం ఎడ్ల బండ్ల పోటీల ను నిర్వహించారు పోటీలను వివిధ గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చి తిలకించారు.మొదటి బహు మతిషేక్ఆయన్ (తీర్మలాపూర్)రెండవ బహుమతి :దర్ణి మనిచరన్ (సితరంపల్లీ)మూడవ బహుమతి గోనె రఘువీర్ రావు (గుదిపేట). గెలుచుకున్నారు. నిర్వాహకులు విజేతలకు బహుమతులను అంద జేశారు.ఈ కార్యక్రమంలో చందోలీ ప్యాక్స్ ఛైర్మన్ గందె వెంకట మాధవరావు ,భాస్కరరావు, ఆలయ కమిటీ ఛైర్మన్ జంగిలి తిరుపతి మరియు కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో నెలకొన్న భక్తుల రద్దీ

ఓదెల ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో జాతర దినం ఆదివారం కావడంతో పలు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి నీ దర్శించుకుని స్వామివారికి అభిషేకాలు అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేసినారు. శివసత్తుల పూనకాలతో ఆలయంలో మారు మోగింది ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లికార్జున స్వామి అని భక్తుల నమ్మకం ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయంలో రద్దీ నెలకొంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేసారు.

## పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన మామునూరు ఏసిపి

పర్వతగిరి, మే 25, ప్రభాతవార్త



పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌ను మామునూరు ఏసిపి సందర్శించారు. ఆదివారం ఉదయం మామునూరు ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా మామునూరు ఏసిపి ఎన్.వెంకటేష్ పర్వతగిరి పోలీస్ స్టేషన్ను సందర్శించారు.పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారు ఏమేం డ్యూటీ చేస్తున్నారు అడిగి తెలుసుకున్నారు.స్టేషన్లో ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన డ్యూటీలను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని చెప్పారు.పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సిబ్బంది అందరితో కలిసి మొక్కను నాటారు.ఇందులో సీఐ పర్వతగిరి బి.రాజగోపాల్, పర్వతగిరి ఎస్సై బి ప్రవీణ్, బి.స్వామి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్, టేబుల్ టెన్నిస్ కోర్టును తనిఖీ చేసిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని సిఇఆర్ క్లబ్‌లోని స్విమ్మింగ్ పూల్, టేబుల్ టెన్నిస్ కోర్ట్‌లను ఏరియా జిఎం బి.వెంకటయ్య ఆదివారం తనిఖీ చేశారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఖర్చుకు వెనుకాడకుండా అత్యుత్తమ క్రీడా సదుపాయాలు అందించేందుకు సంస్థ ఎప్పుడు ముందుంటుదని, ఉద్యోగుల జీవన శైలిని మెరుగు పరుచుకొని సంస్థ అందిస్తున్న క్రీడా పరికరాలను వినియోగించుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం సివిల్ ధనుంజయ, అధికారుల సంఘం ప్రతినిధి జనార్ధన్, డివైపిఎం వంశీధర్, ఓసిపి3 సంక్షేమాధికారి అజీజ్, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ పోశం, జనరల్ క్యాప్టన్ సంతోష్, నాయకులు శ్యాంసన్, సాంబశివ రావ్, రవీందర్ తదితరులున్నారు.

## సంక్షేమాధికారి కుటుంబానికి ఆర్థిక సహాయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన ఓసిపి3 ప్రాజెక్ట్ సంక్షేమాధికారి పి.రాజు కుటుంబానికి ప్రాజెక్ట్‌లోని అధికారులు ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్ చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఓ నిబద్ధత గల సహోద్యోగిని కోల్పోయామని, ఇది తీవ్రమైన లోటని, ఆయన కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో ఈ సహాయం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ భారత్ కుమార్, సిఎంఓఏఐ జనరల్ సెక్రెటరీ నర్సింహులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇప్టా 83వ వార్షికోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా) 83వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఇప్టా జాతీయ నాయకులు కె.స్వామి పతాకావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో ప్రజలు, కార్మిక, కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ ఆట పాటలతో చైతన్యం తీసుకువచ్చారని ఆయన అన్నారు. సిపిఐ నగర కార్యదర్శికె.కనకరాజ్ మాట్లాడుతూ గోదావరి ఖనిలో నిర్మిస్తున్న కళాభవన్‌కు ఇప్టా జాతీయ నాయకులు అమరజీవి జాకబ్ పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు ఎజ్జ రాజయ్య అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి వై.లెనిన్, నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, మడికొండ ఓదేమ్మ, తొడుపునూరి రమేశ్ కుమార్, మార్కపూరి సూర్య, అబ్దుల్ ఘని, కళాకారులు జూల మోహన్, నూకల మొండి, తదితరులు పాల్గొన్నారు.



## ధర్మపురి వార్త

## ఉపాధ్యాయుడికి విశిష్ట సత్కారం

ధర్మారం, ప్రభాతవార్త:



ధర్మారం మండలంలో బాలసాహిత్య వికాసం కోసం విశిష్ట సేవలు అందిస్తూ, విద్యార్థులు పలు రచనలు చేసేలా ప్రోత్సహిస్తున్న నర్సింహుల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు కందుకూరి భాస్కర్ కు అరుదైన గౌరవం దక్కింది. పిల్లలచే రచనలు చేయిండమే కాకుండా వారు రాసిన రచనలను పుస్తకాల రూపంలో తీసుకువస్తూ, వారికి తెలుగుభాషా సాహిత్యం పట్ల అభిరుచని కలిగించిన భాస్కర్ ఇప్పటివరకు విద్యార్థులు రాసిన పన్నెండు పుస్తకాలను ముద్రించాడు. బాల సాహిత్యంలో చేస్తున్న సేవలకు గుర్తింపుగా తెలంగాణ సారస్వత పరిషత్ 82వ స్థాపన దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరబాద్ లో నిర్వహించిన బాల సాహిత్య సమ్మేళనంలో భాస్కర్ ను ప్రశంసాపత్రం, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య, శాంతా వసంతా ట్రస్ట్ వ్యవస్థాపకుడు డా. కె.ఐ.వర ప్రసాదరెడ్డి, నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా దక్షిణ ప్రాంతీయ అధికారి డా. పత్తిపాక మోహన్, నిర్వాహకులు గరిపెల్లి అశోక్, కూకట్ల తిరుపతి, యువశ్రీ మురళి మరియు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన బాలసాహితీవేత్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో జూనియర్ లెక్చరర్ల నిరసన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ లు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. రెండవ వార్షిక ఇంక్రిమెంట్ ను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ నిలుపుదల చేసినందుకు నిరసనగా జూనియర్ లెక్చరర్లు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష విధులకు హాజరైనల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు న్యాయబద్ధంగా వచ్చేటువంటి వార్షిక ఇంక్రిమెంట్ ను కొందరు ప్రిన్సిపల్స్ అన్యాయంగా నిలిపివేశారని జూనియర్ లెక్చరర్లు ఆరోపించారు. తక్షణమే ఇంటర్మీడియట్ ఉన్నత అధికారులు స్పందించి తమకు వార్షిక ఇంక్రిమెంట్ ను ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ 711 అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర నాయకులు, ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకోవాలి

-పెట్టుబడి లేని నిరుపేదలకు మెప్మా నుంచి రుణం మంజూరు

-ఇండ్ల నిర్మాణాలకు ఇసుక ఉచితం

-మంజూరు పత్రాలు ఇవ్వడం ఆనందంగా ఉంది

-రాజన్న సిరిసిల్ల జిల్లా  కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-సిరిసిల్లలో 764 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు పంపిణీ



సిరిసిల్ల బ్యూరో,  ప్రభాతవార్త:





ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారంతా త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఆదివారం రెండో విడత కింద 764 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు సిరిసిల్ల జూనియర్ కళాశాల మైదానం ఆవరణ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్, కే కే మహేందర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సిరి సిల్లలో 764 మం దిని పారదర్శ కంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలి పారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు లబ్ధి దారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ వెల్లడించారు.

## మంజూరు పత్రాలు ఇవ్వడం సంతోషం

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రతి వారం నిర్వహించే ప్రజావాణికి ప్రజలు వచ్చి తమకు ఇండ్లు ఇప్పించాలని కోరేవారని కలెక్టర్ గుర్తు చేశారు. అలాంటి పేదలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఇవ్వడం సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించే సహాయాన్ని పొంది తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఆకాంక్షి ంచారు

## పురోగతి ప్రకారం నిధుల విడుదల

ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని, ఎక్కడా పైరవీ చేయాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ఇసుక అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక కోసం సంబంధిత వార్డ్ ఆఫీసర్లు తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో మెప్మా నుంచి రుణం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వెలుముల స్వరూపారెడ్డి, సెస్ చైర్మెన్ చిక్కాల రామారావు, హౌసింగ్ పీడీ శంకర్, డిఆర్డిఓ శేషాద్రి, మున్సిపల్ కమిషనర్ వాణి, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు**

**మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

బీర్ పూర్-ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా  బీర్ పూర్ మండలం లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ , మార్క్ ఫెడ్ చైర్మన్ లోక్ బాప్ రెడ్డి లు పర్యటించి అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యం సెంటర్లను సందర్శించారు. పర్యటనలో భాగంగా నర్సింహుల పల్లె గ్రామంలోని ఐకెపి మరియు పాక్స్  సెంటర్లోని వరి ధాన్యాల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... అకాల వర్షాలకు వరి ధాన్యం తడిచి ముద్దైతే ఏ ఒక్క అధికారి గాని నాయకుడు గాని పట్టించుకునే నాధుడే లేడు అని అన్నారు. .. కల్లలోకి రాజకీయం చేయడానికి రాలేదు రైతుల కష్టం బాధ చూసి వచ్చామని అన్నారు .. ఒకపక్క రైతులు అరిగోస పడుతుంటే రేవంత్ రెడ్డి కి అందాల పోటీలు అవసరమా అని అన్నారు. .. కెసిఆర్ గారి హయాంలో 24 గంటల కరెంటు నీళ్లు ఇచ్చి చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకున్న నాయకుడు కేసీఆర్ గారు అని అన్నారు... కాళేశ్వరం ప్రాజెక్టులోని నీళ్లన్నీ సముద్రంలోకి వదిలి కేసిఆర్ గారిని బద్నాం చేయాలని చూస్తున్నారు .. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని అన్నారు ప్రభుత్వంపై తిరగబాటు రైతులతోనే మొదలైందని, త్వరలోనే రైతులు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు .. ఓట్ల కోసం ప్రతి ఇల్లు తిరిగిన నాయకులు రైతులకు కష్టాలొస్తే ఇప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు... కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంటు లేకున్న కూడా రైతులు కష్టపడి పంట పండిస్తే సకాలంలో వరి ధాన్యం కొనుగోలు చేయలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. .. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి రైతుల్ని ప్రజల్ని మోసం చేశారని అన్నారు. .. కాలంతో పాటు ప్రభుత్వం కూడా రైతులపై పగ పట్టిందని అన్నారు .. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు .. బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా రైతులకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల అధ్యక్షుడు తెలు రాజు మాజీ పాక్స్ చైర్మన్ మెరుగు రాజేశం, మాజీ సర్పంచ్ భూమన్న పాక్స్ డైరెక్టర్ సతీష్ మాజీ వర్డ్ మెంబర్ సుధాకర్ నాయకులు శ్రీనివాస్, సుదర్శన్ లక్ష్మీ నారాయణ సుధ రమేష్ అన్నం రాజేందర్ రైతులు మహిళలు పాల్గొన్నారు.

# కొత్తపల్లెలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త:





మల్యాల మండలం సర్వాపూర్ పరిధిలోని కొత్తపల్లిలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రజల హక్కులను రక్షి ంచే గొప్ప పత్రిక అని, ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడే సమాజం ప్రగతి పథంలో చేరుతుందన్నారు, కార్యక్రమంలో మల్యాల సిఐ నీలం రవి, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్ రెడ్డి ,దారం ఆది రెడ్డి, మ్యాక లక్ష్మణ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, జంగలి హనుమంతు, సదాశివరెడ్డి, మిలిటరీ శ్రీనివాస్, నలువాల సంజీవ్, బండి రవి, సింగల్ విండో డైరెక్టర్ సంత ప్రకాష్ రెడ్డి, బోట్ల ప్రసాద్ , అగంత వంశీ, సంఘని రవి తోపాటు అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాలింగార్చన

-పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:

మాస శివరాత్రి పర్వదిన సందర్భంగా స్థానిక శ్రీరామలింగేశ్వర స్వామి



ఆలయంలో ఆదివారం మహాలింగార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు స్వామివారికి రుద్ర నమకం, చమకం, మన్య సూక్తం, పురుష సూక్తంతో అభిషేకం నిర్వహించారు. అలాగే హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.